నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 19 జూలై 2024 14 పేజీలు

## రుణమాఫీ అంశంపై
# బ్యాంకర్లు నిబంధనలు పాటించాలి




- రైతు ఇబ్బందులు పడకుండా చూడాలి
- జిల్లాలో 35,686 రైతు కుటుంబాలకు 194.64 కోట్లు జమ
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో సమన్వయ సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
రైతు రుణమాఫీ అంశంలో బ్యాంకర్లు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని పమేలా సత్పతి ఆదేశించారు.గురువారం కరీంనగర్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో రైతు రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీకి సంబంధించిన అంశాలపై బ్యాంకర్లతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో 35,686 రైతు కుటుంబాలకు సంబంధించిన 37,745 బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం 194.64 కోట్లు (మిగతా 2లో)



## సింగరేణి నిర్లక్ష్యం ఖరీదు..
# రెండు నిండు ప్రాణాలు

- ప్రమాదం పై సీఎండీ సీరియస్
-వర్షాకాలం మట్టి గురించి తెలియదా

**సూర్య, సెంటినరీ కాలనీ**
సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం ఖరీదు రెండు నిండు ప్రాణాలు బలయ్యారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ క్వారీలో బుధవారం జరిగిన సంఘటనలో ఫిట్టర్ ఉప్పుల వెంకటేశ్వర్లు, జనరల్ మజ్దూర్ గాదం విద్యాసాగర్ మట్టిలో కూరుకోని మృతి చెందిన విషయం (మిగతా 2లో)



# బాబోయ్.... శునకాలు... వానరాలు

- బెంబేలెత్తుతున్న హుజురాబాద్ ప్రజలు

**సూర్య, హుజురాబాద్.**
ఒకవైపు కోతులు (వానరాలు)... మరోవైపు శునకాలు (కుక్కలు) హుజురాబాద్ పట్టణంలో విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తున్నడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఎప్పుడు కోతులు వస్తాయో , ఎప్పుడు కుక్కలు కరుస్తాయో తెలియని అయోమయ స్థితిలో హుజురాబాద్ ప్రజలు ప్రాణాల అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారు. పట్టణంలో కోతులు విచ్చలవిడిగా తిరుగుతూ చేతికి అందిన వస్తువులు తీసుకొని వెళ్తున్నాయి . చిన్న, పెద్ద భేదాలు లేకుండా భయపెడుతున్నాయి. ఒక్కొక్కసారి కోతుల గుంపు సుమారు 50 వరకు ఒక ప్రాంతం కు వచ్చి అక్కడ బీభత్సం సృష్టిస్తున్నాయి. కోతులు వచ్చాయంటే ప్రజలు ఇంటి నుండి బయటకు రావడానికి జంకుతున్నారు. కోతులను భయపెట్టడానికి కొంతమంది టపాకాయలు కాలుస్తున్నారు. కానీ టపాకాయల భయం కూడా కోతులకు లేకుండా పోయింది. కోతుల దాడిలో హుజురాబాద్ పట్టణంలో పలువురు గాయాల పాలు అయ్యారు. ఉదయం లేవగానే ఎవరి ఇంటి ముందు కోతులు ఉంటాయో చెప్పలేని పరిస్థితి ఉంది.



2లో



## సూర్య" కథనానికి స్పందన 2లో
# కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

- సూర్య దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

**సూర్య, రాయికల్**



## రైతుల కళ్లలో ఆనందం చూడడమే
# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య కోనరావుపేట** 2లో



# సింగరేణి నిర్లక్ష్యం ఖరీదు .. రెండు నిండు ప్రాణాలు

**(మొదటి పేజీ తరువాయి)**

విధితమే. ఈ ప్రమాదం యజమాన్యం నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతుందని స్థానిక కార్మిక సంఘ నేతలు కార్మికులు, ఆరోపిస్తున్నారు. క్వారీ లోపల పైప్ లైన్ లీకేజ్ అయ్యిందని,దానిని మరమ్మత్తులు చేయాలని యాజమాన్యం ఫిట్టర్ తో సహా ముగ్గురు జనరల్ మజ్దూర్ లను పురమాయించింది. పని స్థలంలో పైప్ లైన్ చుట్టూ తవ్విన భారీ గుంత అనుకున్న రీతిలో రక్షణ ఉండే విధంగా తవ్వకపోవడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని చెప్పవచ్చు. ప్రమాదం జరిగే సమయం కు అక్కడ మట్టి లీకేజీ నీటితో తడిగా ఉండడం,మరోవైపు వర్షం పడడం,దీనికి తోడు పని స్థలం పక్కనుండే భారీ వాహనాలైన డంపర్లు వెళ్లడం తో మట్టి ఒకేసారి కృంగిపోయి వీరి మీద పడినట్లు తెలిసింది. ప్రమాదం జరిగే స్థలంలో ముందుగా గుంతను వెడల్పుతో త్రవ్వి ఉంటే ఈ ప్రమాదం చోటు చేసుకునేది కాదు....ఈ నిర్లక్ష్యానికి భారీ మూల్యం రెండు నిండు ప్రాణాలు మట్టిలో కలిసిపోయాయి.

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీ.ఎం.ఎస్ వెంకన్న:-**

ఓసీపీ-2 ప్రాజెక్టులో బుధవారం రాత్రి ఇద్దరు కార్మికుల మృతి చెందిన సంఘటన స్థలాన్ని మైనింగ్ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ డీ.ఎం.ఎస్ వెంకన్న పరిశీలించారు. సంఘటనా స్థలంలో వివరాలు సేకరించారు. అదేవిధంగా డైరెక్టర్ లు ఎన్.వి.కె.శ్రీనివాస్(ఆపరేషన్స్), జి.వి.రెడ్డి(పీ%ఉ%పీ) లు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.వీరి వెంట జీఎం లు నరేంద్ర సుధాకర్ రావు(ఆర్జీ-3),జి. గురవయ్య, కే హెచ్.ఎన్. గుప్తా(సేఫ్టీ) లు ఉన్నారు.

**ప్రమాదంకు ఐఎన్టీయూసీ బాధ్యత వహించాలి:-**

**- మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

ఓసీపీ-2 ప్రాజెక్టు లో జరిగిన ప్రమాదం కు ఐ ఎన్ టి యు సీ బాధ్యత వహించాలని మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ డిమాండ్ చేశారు. ఐఎన్టీయూసీ నాయకుల ఒత్తిడి మేరకే అధికారులు పనిచేస్తూ, కార్మికులను బదిలీ చేయడంతో మానసిక ఒత్తిడికి గురి అయ్యి ఆంజనేయులు అనే కార్మికుడు మృతి చెందగా, పని స్థలంలో రక్షణ లేకపోవడంతో వెంకటేశ్వర్లు, సమ్మయలు మృతి చెందారని ఆయన



ఆరోపించారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా మారిందని, ఇక సింగరేణిలో పోరాటాలు తగ్గిపోయాయని ఆరోపించారు. ఇప్పటికైనా ఏఐటియుసి నాయకులు కళ్ళు తెరిచి కార్మికుల పక్షాన నిలబడాలని కోరారు. ఈయన వెంట టీబీజీకేఎస్ నాయకులు నాగేల్లి సాంబయ్య,గౌతం శంకర్,దేవ శ్రీనివాస్,దామెర.శ్రీనివాస్ ఉన్నారు.

**యాజమాన్యమే హత్యలు చేస్తుంది:-**

**-ఏఐటీయూసీ**

సింగరేణి యజమాన్యామే కార్మికులను హత్య చేస్తుందని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై.వి. రావు,జూపాక రాంచెందర్, ఎం.ఆర్.సి.రెడ్డి ఆరోపించారు. రక్షణను విడనాడి, ఉత్పత్తి ధ్యేయంగా అధికారులు ముందుకు సాగుతూ కార్మికుల మీద ఒత్తిడి పెంచి మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే దీనికి బాధ్యులైన అధికారులను చట్టరీత్యా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**బాధ్యులపై కఠిన చర్యలు:-**

**-ఆపరేషన్స్ (డైరెక్టర్) ఎన్.వి.కే**

ఓసీపీ-2 ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందడం బాధాకరమని సింగరేణి సంస్థ ఆపరేషన్ డైరెక్టర్ ఎన్. వి.కె శ్రీనివాస్ అన్నారు. షావల్స్ తో మరికొంత దూరం మట్టితోడి పనిచేయించితే ఈ ప్రమాదం జరగకపోయెదని అన్నారు. ప్రమాదంపై డిఎంఎస్ అధికారులతో విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. మృతుల కుటుంబాలను సంస్థ పరంగా ఆదుకుంటామన్నారు. ఈయన వెంట జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ఓసీపీ-1 పీ ఓ నాలజలా.రాధాకృష్ణ, అధికార ప్రతినిధి ముప్పిడి రవీందర్ రెడ్డి, ఎస్ ఎస్ ఓ లు బి.వీర రెడ్డి,ఇనుగాల లక్ష్మీనారాయణ,డీవైపీఎం లు పీ. రాజేశం, గుర్రం శ్రీహరి,వెల్ఫేర్ ఆఫీసర్ బండారి.మురళి ఉన్నారు.



**బోర్డర్ లో సైనికులతో సింగరేణి కార్మికులు సమానం :-**

**- ఎమ్మెల్యే మక్కన్ సింగ్, శ్రీనుబాబు, జనక్ ప్రసాద్**

బోర్డర్ లో సైనికులతో సింగరేణి కార్మికులు సమానమని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు, మినిమం వెజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ లు అన్నారు. ఓసీపీ-2 ప్రాజెక్ట్ ప్రమాద బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని అన్నారు. సింగరేణి సంబంధిత అధికారులతో మాట్లాడి కార్మిక కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని అన్నారు.

**ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో యాజమాన్యం రక్షణ చర్యల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం :-**

**-సిఐటియు**

సింగరేణి యాజమాన్యం రక్షణ చర్యల నిర్లక్ష్యం మూలంగానే ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో ఇద్దరు కార్మికుల మృతి చెందారని సిఐటియు యూనియన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మెండె శ్రీనివాస్, ఆర్జీ-3 కార్యదర్శి దొమ్మాటి కొమురయ్య లు అన్నారు. మట్టి పేల్లలు కూలి పిట్టర్ కార్మికుడు ఉప్పు వెంకటేశ్వర్లు, జనరల్ మజ్దూర్ కార్మికుడు విద్యాసాగర్ ల మృతికి రక్షణ అధికారుల నిర్లక్ష్యమే స్పష్టంగా కనబడుతున్నదన్నారు. ఆర్భాటంగా ప్రకటించిన కోటి రూపాయల ఎక్స్రేషియా ఇచ్చి చేతులు దులుపు కోకుండా నిండు ప్రాణాల మృతికి కారణమైన ఓసిపి-2 రక్షణ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని మృతుల కుటుంబాలకు యాజమాన్యం మరో కోటి రూపాయల ఎక్స్రేషన్ బేషరతుగా గా చెల్లించాలని డిమాండ్ చేశారు.

# రుణమాఫీ అంశంపై బ్యాంకర్లు నిబంధనలు పాటించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

జమ చేయనుందని తెలిపారు. రేషన్ కార్డును కేవలం రైతు కుటుంబాల గుర్తింపు కోసమే ప్రభుత్వం తీసుకుంటున్నదని చెప్పారు. రైతు కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొని రైతు రుణమాఫీని వర్తింపజేస్తుందని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడుకుండా బ్యాంకర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా బ్యాంకుల్లో రైతుల అనుమానాలను నివృత్తి చేసేందుకు ఎంక్వయిరీ కౌంటర్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రైతులతో మర్యాదగా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా సిబ్బంది సమాధానాలు ఇవ్వవద్దని సూచించారు. లేనిపోని అపోహలు సృష్టించేలా వ్యవహరించ వద్దని పేర్కొన్నారు. కలెక్టరేట్లో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాల యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రుణమాఫీ పై రైతుల అనుమానాలను వృత్తి కల్పించేందుకు, సూచనలు, సలహాలు అందించే ందుకు కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. ఆయా గ్రామాల్లో వ్యవసాయ అధికారులు సైతం రైతులకు అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలు అందించాలని చెప్పారు. రైతుల రద్దీ ఏర్పడనున్న దృష్ట్యా బ్యాంకుల్లో తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచిం చారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎల్డిఎం ఆంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి బత్తుల శ్రీనివాస్, కేడీసీసీబీ సీఈవో సత్యనారాయణ రావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బాబోయ్.... శునకాలు... వానరాలు

**సూర్య, హుజురాబాద్.**

చెట్లు ఉన్న ప్రాంతాలు మైదాన ప్రాంతాలు ఇలా ఒక్కటేమిటి ఎక్కడైనా కోతులు దర్శనమిస్తున్నాయి. చినుకులు పడ్డాయి అంటే ఆ ప్రాంతం నుండి కోతులు తిష్ట వేస్తూ కదలడం లేదు దాంతో ఆ వీధి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గత ఏడాది క్రితం హుజురాబాద్ మున్సిపాలిటీ వారు కోతులను పట్టి అడవికి పంపించారు. కానీ కోతుల సంఖ్య మాత్రం తగ్గడం లేదు. ఒక్కొక్కసారి 50 నుండి 100 కోతులు రోడ్లపై కూర్చుండడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. హుజురాబాద్ పట్టణంలో గత రెండు రోజులుగా కుక్కల స్వైర విహారం కొనసాగుతూ వాటి మూలంగా సుమారు 35 మంది గాయపడి ఆస్పత్రుల పాలయ్యారు. దీంతో హుజురాబాద్ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బుధవారం ఒక పిచ్చి కుక్క 25 మందిని విచక్షణారహితంగా కలవడం తిరిగి అదే కుక్క గురువారం కూడా మరో 9 మందిని కరిచింది. పిచ్చికుక్క స్వైర విహారం వల్ల 25 మంది గాయాల పాలు కావడంతో గురువారం పిల్లలను పాఠశాలకు పంపడానికి తల్లిదండ్రులు జంకారు. గురువారం కూడా మున్సిపల్ సిబ్బంది ఆరుగురు తో పాటు మరో ముగ్గురిని గాయపరిచింది కాగా ప్రత్యేక బృందాన్ని రప్పించి పిచ్చికుక్కను పట్టుకొని ఇతర ప్రాంతాలకు తరలించారు. మధు టాకీస్ పరిసర వీధుల్లో, ప్రతాప్ వాడ, పకీరువాడ, మామిళ్ల వాడ, గాంధీనగర్, పద్మా నగర్, తదితర కాలనీలో వీధి కుక్కలు భారీ సంఖ్యలో ఉండి వచ్చి పోయే ప్రయాణికులను వెంబడిస్తున్నాయి. దాంతో ప్రజలు భయంతో పరుగులు తీస్తూ గాయాల పాలవుతున్నారు. ఒకవైపు కుక్కలు మరొకవైపు కోతులు ప్రజలను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నాయి. వీటివల్ల ప్రజలు తీవ్ర మానసిక ఒత్తిడిలకు గురవుతున్నారని సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు కోతుల నుండి కుక్కల నుండి రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**సూర్య, రాయికల్**

ఈనెల 10న సూర్య దినపత్రికలో ప్రచురితమైన "కళ్యాణ లక్ష్మి చెక్కుల కోసం లబ్ధిదారుల ఎదురుచూపు" నెలలు గడుస్తున్న అందని చెక్కులు,ఆందోళనలో లబ్ధిదారులు అనే శీర్షికన వార్త కథనం ప్రచురితమైంది.కాగా ఇట్టి కథనానికి స్పందించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గురువారం మండలంలోని 66 మంది మహిళా లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మహిళల లబ్ధిదారులు "సూర్య" ప్రతినిధితో మాట్లాడుతూ నెలల తరబడి నుండి ఎదురుచూస్తున్న కళ్యాణ లక్ష్మి చెక్కులు రావడానికి కృషిచేసిన "సూర్య" దినపత్రికకు,స్పందించి వెంటనే చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

**మహిళలకు ఎల్లప్పుడు అండగా ఉంటా:ఎమ్మెల్యే**

మహిళలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ పట్టణ గుడేటి రెడ్డి సంఘం లో రాయికల్ పట్టణ,మండలానికి చెందిన 66 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి



పథకం ద్వారా మంజూరు అయిన 66 లక్షల రూపాయల విలువగల చెక్కులను,116 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 23 లక్షల 50 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియోజకవర్గ అభివృద్ధి కోసం,ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం కోసం,సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పని చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ఆయన అన్నారు.ప్రతిపక్షాలు చేసే ఆరోపణలు వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత తరుణంలో సీఎం రేవంత్ చొరవతో నియోజకవర్గంలోని 600 మంది లబ్ధిదారులకు ఒక కోటి 20 లక్షల సీఎం సహా నిధి చెక్కులు తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. తాను ఈ ప్రాంతా అభివృద్ధి కోసం అందరితో కలిసి పని చేస్తానని నేను ఏ కాంట్రాక్టు బిల్లుల కోసం పార్టీలో చేరలేదని,నాకు అన్ని రకాల వసతులు ఉన్నాయని,కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసం మాత్రమే కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆయన అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి కృషితో అన్ని నియోజకవర్గాల కంటే ముందుగా,జగిత్యాల నియోజకవర్గంను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,ఎమ్మార్వో ఖయ్యూం,ఎంపిడిఓ,ఇంచార్జి కమిషనర్ చిరంజీవి,కౌన్సిలర్ అనూ రాధ,కో ఆప్షన్ సభ్యులు సోహెల్,మహేంద్ర బాబు,నాయకులు కోల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కళ్లలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**సూర్య కోనరావుపేట**

రైతుల కళ్లలో ఆనందం చూడడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకి రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ..జిల్లాలోని 23వేల పై చిలుకు రైతులకు దాదాపు రూ. 137 కోట్లు మాఫీ కానున్నాయని వెల్లడించారు. ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఒక మోడల్ కాబోతుందని పేర్కొన్నారు. వ్యవసాయ భూమి ఉండి, పట్టాదారు పాసు పుస్తకం ఉన్న రైతు బ్యాంక్ లో రుణం తీసుకుంటే కచ్చితంగా రుణ మాఫీ వర్తిస్తుందని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. రైతులకు సాగులో నూతన పద్ధతులు, యంత్ర పరికరాలు వివిధ అంశాల్లో సలహాలు, సూచనలు అందించేందుకు రైతు వేదికల్లో లిరైతు నేస్తంలి పేరిట కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, డీఏఓ భాస్కర్, మండల వ్యవసాయ అధికారులు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్,జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్,కచ్చకాయల ఎల్లయ్య,గొట్టే రుక్మిణి,నాయకులు ప్రభాకర్ రెడ్డి,వెంగలి వెంకన్న గౌడ్,దేవరకొండ నర్సింహాచారి,నందు గౌడ్, బొర్ర రవీందర్,వినయ్ గౌడ్,వీరవేని తిరుపతి,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

## -బాధితులకు ప్రభుత్వం పునరావాసం కల్పించాలి -సామాజికవేత్త సబ్బని వెంకట్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో ఇటీవల అగ్ని ప్రమాదం సంభవించి సర్వం కోల్పోయిన చిరు వ్యాపారులకు 5000 రూపాయలను గురువారం సామాజికవేత్త, జన్ పాక్ట్ వైస్ చైర్మన్ సబ్బని వెంకట్ అందించారు. సోమవారం అర్ధరాత్రి జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో 32 మంది పండ్లు, కొబ్బరి బోండాలు, బట్టలు, దీపాలు, రబ్బర్లు, చెప్పులు తదితర వాటిని అమ్ముకునే చిరు వ్యాపారులు, పలు పనులు చేసుకునే మెకానికులు తీవ్రంగా నష్టపోయారు. అగ్ని తీవ్రత ఎక్కువగా ఉండడంతో పలువురు వ్యాపారులు పూర్తిగా నష్టపోయారు. అగ్ని ప్రమాదం వల్ల చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారని తెలుసుకున్న సామాజికవేత్త సబ్బని వెంకట్ 31 మంది చిరు వ్యాపారులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు. కాగా గురువారం తాను ఇచ్చిన ప్రకటన ప్రకారం బస్టాండ్ వద్ద అగ్ని ప్రమాద బాధితులకు 5000 రూపాయలను అందించారు. అగ్ని ప్రమాద ఘటనలో నష్టపోయిన బాధితులందరూ తమకు దేవుడిలా ఆర్థిక రూపేనా ఆదుకున్న సబ్బని వెంకట్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి పదవులు లేకపోయినా, రాజకీయ పార్టీకి చెందక పోయినప్పటికీ చిరు వ్యాపారుల బాధలు చూసి స్పందించడమే కాకుండా వారికి ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు రావడం పట్ల ప్రజాస్వామ్యవాదులు, మేధావులు వెంకట్ ను అభినందించారు. సామాజిక స్పృహ కలిగి ఉండాలని, వెంకట్ లాంటి ఉదార స్వభావం గల వారిని ప్రజలు మర్చిపోరని వారన్నారు. కాగా ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ అనుకోని సంఘటనలు జరిగి పేదలు రోడ్డున పడిన సందర్భాలు ఎదురైనప్పుడు ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి చేతనైనంత ఆర్థిక సహాయం అందించడం ద్వారా మానవతను చాటుకోవాలని అన్నారు. ప్రభుత్వం నష్టపోయిన బాధితులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించాలని, ఎప్పటి మాదిరిగా బాధితులు తమ వ్యాపారం కొనసాగించుకునేందుకు పునారావాస చర్యలు కూడా తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య, నాయకులు సంగెం సత్యనారాయణ, చిలుకమారి శ్రీనివాస్, అర్జున్, చంద్రశేఖర్, వెంకటేష్, ఖలీద్ హుస్సేన్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లీగల్ సెల్ సమావేశం ఏర్పాటు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ డిసిసి కార్యాలయంలో గురువారం జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.సీనియర్ న్యాయవాది రాచకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఇట్టి సమావేశానికి డిసిసి లీగల్ సెల్ చైర్మన్ రూపురెడ్డి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన వహించగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సేల్ చైర్మన్, మాజీ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగిందిసమావేశానికి హాజరైన పలువురు న్యాయవాదులు సూచనలు సలహాలు చేయడంతో పాటు వారి అభిప్రాయాలను తెలియజేయడం జరిగింది.న్యాయవాది, మాజీ డిసిసి లీగల్ సెల్ చైర్మన్ రూప్ రెడ్డి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ బలోపేతం కావాలి అని అన్నారు.ఈ సమావేశంలో న్యాయవాదులు రాచకొండ ప్రభాకర్, ఉప్పుల అంజనీ ప్రసాద్, పివి రాజ్ కుమార్, లుక్క రాజేశం, సింగిరెడ్డి లక్ష్మారెడ్డి, బద్దం నరసింహారెడ్డి, పెంచాలా లక్ష్మణ్ రావు, మల్యాల సుజిత్ కుమార్, గంగుల దిలీప్, ఎండి నవాజ్, వడ్లూరి కృష్ణ, కొత్తకొండ శంకర్, బోనాల మురళి మనోహర్, పిజ్జా రవికుమార్, కూడలి శ్రీధర్, పంజాల కుమారస్వామి గౌడ్, కనుకుల సంజీవరెడ్డి, బూడిద మల్లేశం, సొల్లు సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా శేఖర్ రావుకు అవకాశం ఇవ్వాలి

-ట్రస్మా **సూర్య, హుజురాబాద్**



రాబోయే కరీంనగర్ - మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేట్ విద్యాసంస్థల, ఉపాధ్యాయుల సమస్యల కోసం తీవ్రంగా కృషి చేస్తున్న ట్రస్మా రాష్ట్ర నాయకులు యాదగిరి శేఖర్ రావుకు విద్యావంతులు ఈసారి అవకాశము ఇవ్వాలని ట్రస్మా హుజురాబాద్ అధ్యక్షులు వకులాభరణం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన హుజురాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ గత పట్టభద్రుల ఎన్నికల సమయంలో పోటీ చేయడానికి ముందుకు వచ్చిన యాదగిరి శేఖర్ రావును అప్పటి ఉద్యోగ సంఘ నాయకుడు మామిళ్ల చంద్రశేఖర్ గౌడ్ కు మద్దతుగా ఉపసంహరించుకున్నారని అన్నారు. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ప్రైవేటు విద్యాసంస్థల, ఉపాధ్యాయుల, నిరుద్యోగుల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న యాదగిరి శేఖర్ రావు అభ్యర్థి అయితే సమస్యలు ప్రభుత్వంతో పోట్లాడి పరిష్కరిస్తారని, అందుకే ట్రస్మా ఆయనకు మద్దతు నిస్తుందని ఆయన అన్నారు. పట్టభద్రుల నియోజకవర్గాలలో ఉన్న అన్ని ట్రస్మా సభ్యులు, ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులంతా ఆయనకు మద్దతుగా నిలుస్తారని అన్నారు. ఈ సమావేశంలో ట్రస్మా హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు బత్తుల రాజ్ కుమార్, జిల్లా నాయకులు మాడిశెట్టి ప్రసాద్, హుజురాబాద్ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కోశాధికారి కోటేశ్వర్ యాదవ్, విజయపాల్ రెడ్డి, గోపాల్, వెంగళరావు, తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన సమ్మిరెడ్డి

**సూర్య జమ్మికుంట**



రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వంలో 2004 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుని రైతు రుణమాఫీ చేశారని తెలిపారు అదే విధంగా వరంగల్ డిక్లరేషన్ సభ లో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క క్యాబినెట్ మంత్రులు మాట నిలబెట్టుకొని భారత దేశ చరిత్ర లోనే ఇంత పెద్ద మొత్తంలో రైతు రుణమాఫీ చేసింది కేవలం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అన్నారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సర కాలంలో రుణమాఫీ కోసం రైతులను నానా రకాలుగా ఇబ్బందులకు గురిచేసింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో సహా సుమారు 12 లక్షల మంది రైతులకు 7000 వేల కోట్ల రుణాలు చెల్లించడం చాలా ఆనందకర విషయం .అని కొనియాడారు రైతు రుణమాఫీతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందని ఈ పండుగను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ రైతులతో కలిసి జరుపుకుంటున్నారని భవిష్యత్తులో కూడా ఇదే విధంగా రైతుల వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని త్వరలోనే మిగితా రుణమాఫీ కూడా చేయడం జరుగుతుందని తుమ్మేటి సమ్మిరెడ్డి అన్నారు

### జ్యోతిష్మతి కళాశాల

## విద్యార్థులకు సిస్టం ఇంజనీర్‌గా ఉద్యోగాలు

**సూర్య తిమ్మాపూర్**



K. Uday Kumar
HT No: 21275A0521



G Prashanth
HT No: 20QK1A0548



K Sai Krishna
HT No: 20QK1A0527

తిమ్మాపూర్ మండల పరిధిలోని జ్యోతిష్మతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ అటానమస్ కళాశాల కు చెందిన విద్యార్థులు ఇటీవల బీటెక్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ముగ్గురు (3) కే ఉదయ్ కుమార్ (21275A0521), జి ప్రశాంత్ (20QK1A0548), కే సాయి కృష్ణ (20Qk1A0527), (TCS) టాటా కన్సల్టెంట్స్ సర్వీస్ కంపెనీ లిమిటెడ్ లో గ్రేడ్ c 1 లో సిస్టం ఇంజనీర్ గా ఉద్యోగాలు సాధించారు.వీరి యొక్క వార్షిక వేతనం (7)ఏడు లక్షలు ప్యాకేజ్ , కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు విద్యార్థులను అభినందించారు. కష్టపడి చదివితే ఎంతటి ఉద్యోగం అయినా సాధించవచ్చు కావున భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలంటే కష్టపడి చదివి మంచి కంపెనీలో ఉద్యోగాలు సాధించాలి.కావున ఈ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులందరూ కష్టపడి చదవాలని ఆకాంక్షించారు.ఈ విద్యార్థులను కరెస్పాండెంట్ సెక్రటరీ జువ్వాడి సుమిత్ సాయి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె ఎస్ రావు, డీన్ అకాడమిక్ డాక్టర్ పీకే వైశాలి ,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

### కృషి పట్టుదలతో పాటు

## ఒక లక్ష్యం ఉంటే విజయాలు అవే వస్తాయి

### -ఫెడరేషన్ ఆఫ్ ఫిలిం సొసైటీ సౌత్ రీజియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ పొన్నం రవిచంద్ర

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కృషి పట్టుదలతో పాటు ఒక లక్ష్యం ఏర్పరుచుకుని ముందుకు సాగినపుడు విజయాలు వాటంతట అవే వస్తాయని ఫెడరేషన్ ఆఫ్ ఫిలిం సొసైటీ సౌత్ రీజియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ పొన్నం రవిచంద్ర అన్నారు. అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా స్థానిక మాచర్ల గార్డెన్లో కరీంనగర్ పట్టణ గౌడ సంఘం, రవిచంద్ర మిత్రమండలి ఆధ్వర్యంలో ఈ రోజు జరిగిన ఆత్మీయ సత్కార సమావేశంలో రవిచంద్ర మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో ఫిలిం సొసైటీ ల పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని, తనను అభిమానంతో సత్కరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సత్కార సభలో పంజాల వెంకటేశ్వర్లు, యాగాండ్ల అనిల్ గౌడ్, కొత్తురి జగన్ గౌడ్, జిల్లా గోప సంఘం అద్యక్షులు అమరగోని నర్సయ్య గౌడ్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌడ సంఘం కోశాధికారి పొన్నం శ్రీనివాస్ గౌడ్,జిల్లా గౌడ సంఘం నాయకులు మాచెర్ల ప్రసాద్, పొన్నం సత్యం గౌడ్, తాళ్ళపల్లి హరికుమార్ గౌడ్, మాచెర్ల అంజన్న గౌడ్, జక్కుల మల్లేశం గౌడ్, దూలం అంజన్న గౌడ్, పంజాల మల్లేశం గౌడ్, పర్కల మురళీ గౌడ్, జగిరి ప్రభాకర్ గౌడ్, పురుషోత్తం సుగుణకర్, బత్తిని సత్యం గౌడ్, జిల్లా గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు

## రైతు రుణమాఫీ పట్ల రైతుల సంబరాలు

**సూర్య, వీణవంక**



రాష్ట్ర ప్రభుత్వం లక్షా రూపాయల రుణమాఫీని పురస్కరించుకొని గురువారం వీణవంక మండలం చల్లూరు రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన నిధుల విడుదల కార్యక్రమంలో రైతులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నేతలు మాట్లాడుతూ రైతు రుణమాఫీ దేశములోనే చారిత్రాత్మకమని కొనియాడారు. మరో రెండు దశల్లో రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు లో పూర్తి నిధుల విడుదల చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వ్యవసాయాధికారి గణేష్, కాంగ్రెస్ నేతలు సాహెబ్ హుస్సేన్, హరిప్రసాద్ రెడ్డి, హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి, రఘుపాల్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, నాగిడి రాం రెడ్డి, మిర్యాల సమ్మిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, మ్యక వీరయ్య తో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన చాడ వెంకటరెడ్డి

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం గునుకులపల్లి గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ చిట్యాల మనోహర్ రెడ్డి (55) ఇటీవల ఆత్మహత్య చేసుకోగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.వృత్తి పట్ల నిబద్ధత తో పనిచేసే మనోహర్ రెడ్డి మరణం అందరికీ తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పిటిసి అందె స్వామి మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కన్వీనర్ కాంతాల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ఉప్పుల రామ్ రెడ్డి, బాల్ రెడ్డి, బంధేల మల్లవ్వ తదితరులు ఉన్నారు

సూర్య దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
శుక్రవారం 19 జూలై 2024




# ఇచ్చిన ప్రతి హామీకి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

**- లక్ష రుణమాఫీతో కాంగ్రెస్ కార్యకర్తల్లో సంబరాలు - ఆగస్టు 15 లోపు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ**

**- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రైతులు - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి లక్ష రూపాయల రుణాలను మాఫీ చేసిన సందర్భంగా గురువారం ధర్మపురి నుండి తిమ్మాపూర్ వరకు బైక్ ర్యాలితో వచ్చి గ్రామంలో రైతు వేదిక లో నిర్వహించిన నిధుల విడుదల కార్యక్రమంలో లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ గ్రామంలోనీ రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల ప్రసంగాన్ని రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ భారత దేశంలో ఇప్పటివరకు రైతులకు సంబంధించిన 2 లక్షల రుణాలను



ఏకకాలంలో రద్దు చేసిన దాఖలాలు లేవని అన్నారు. ధనిక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 1 లక్ష రూపాయల రుణ మాఫీనీ కూడా చేయలేకపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 31 వేల కోట్లతో రుణ మాఫీ చేయనుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఎన్నికల్లో ఇచ్చిన హామీనీ నిలబెట్టుకోవాలని ఉద్దేశంతో రూపాయి రూపాయి పోగు చేసి రైతులకు రుణాలను మాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 వ తేది వరకు రైతులకు పూర్తి స్థాయిలో రుణాలను మాఫీ చేస్తామని అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారేంటిలలో 5 గ్యారేంటీలను అమలు చేయడం జరిగిందని అన్నారు. రైతులకు సంబంధించిన రుణాలను మాఫీ చేసే విధంగా ముందుకు వెళ్ళడం జరుగుతుందని, ఇది రైతులందరు సంతోషంగా ఉండవలసిన సమయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉంటుందని, రైతును రాజును చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఉండనున్నాయని ఈ సంధర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, కుంట సుధాకర్, సీపతి సత్యనారాయణ, సుముఖ్, ఆశెట్టి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరభిషేకం...

**సూర్య మెట్‌పల్లి:-**



రైతులకు రుణమాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో పట్టణంలోని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి చరిత్ర లో నిలిచి పోతారని అన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ కి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడం తో రైతుల్లో ఆనందం నెలకొంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాకిటి సత్యం రెడ్డి,కూన గోవర్ధన్,మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దీన్ పాషా,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా సేవ దళ్ అధ్యక్షులు అందె మారుతీ,జిల్లా కిషన్ సెల్ ఉప అధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, అసెంబ్లీ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,ఆనంద్ రెడ్డి,మామిడి రాజశేఖర్ రెడ్డి, ఇప్పపల్లి గణేష్, కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలకు పొంచి ఉన్న ముంపు ముప్పు

**- గొలుసు కాలువలు పూడిక తీయాలి**

**- లేదంటే పట్టణ ప్రజలకు ప్రమాదం- ఎస్సారెస్పీ ఈఈ ఖాన్**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రం శివార్లలోని చెరువులను అనుసంధానం చేస్తూ నిర్మించిన గొలుసు కాలువలు పూడికతో నిండిపోయాయని ఎస్సారెస్పీ ఈఈ ఖాన్ తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని చింతకుంట నుండి కండ్లపల్లి చెరువు, ధరూర్, మోతె చెరువుల మధ్య నిర్మించిన గొలుసు కాలువల్లో చెత్తతో నిండిపోయి చెట్లు పెరిగి నీరు ప్రవహించే పరిస్థితి కనిపించడం లేదని తాను క్షేత్రస్థాయిలో చేసిన పర్యటనలో గుర్తించానన్నారు. మున్సిపల్ అధికారులు గొలుసుకట్టు కాలువల్లో పూడిక తీయించకపోతే విస్తారంగా వర్షాలు కురిసి చెరువుల్లో నీరు నిండితే చెరువు కట్టలు తెగిపోయి జగిత్యాల జిల్లా కేంద్రం ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం వర్షపాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో గొలుసుకట్టు కాలువల్లో పూడిక తీయించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పూడిక తీయకుండా ఉంటే వర్షాలు విస్తారంగా కురిస్తే మాత్రం జగిత్యాల ముంపకు గురికాక తప్పదని అభిప్రాయపడ్డారు



## అభివృద్ధి పనులను పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య- కోరుట్ల**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కోరుట్ల నియోజకవర్గాని అభివృద్ధి పనుల కోసం మంజూరి చేసిన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం పరిశీలించారు. కోరుట్ల పట్టణ అనుబంధ గ్రామమైన ఎకిన్ పూర్ లోని బేతాళ స్వామి ఆలయ సమీపంలో చేపట్టిన బోరు బావి పనులను ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నిధుల మంజూరు కి కృషిచేసిన జువ్వాడి కృష్ణారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్ ,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ, ఏలేటి మహిపాల్ రెడ్డి, అజయ్, సోగ్రాబి ,శంకర్ గౌడ్, తెడ్డు విజయ్, బన్న రాజేష్, మ్యాదరి లక్ష్మణ్, సదుల వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న తార్ డబల్ రోడ్డు పనులు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని కల్లూరు గ్రామం అయిలాపూర్ మీదుగా యూసుఫ్ నగర్ గ్రామం వరకు తార్ డబుల్ రోడ్డు పనులు ప్రారంభించడంపై కల్లూరు తాజా మాజీ గ్రామ సర్పంచ్ వనతడుపుల అంజయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ డబుల్ రోడ్డు పనులు పూర్తి అవుతే మూడు గ్రామాలకు ప్రయాణ మార్గం దగ్గరవుతుందని ఆయన అన్నారు. సుమారు 14 కోట్లతో కల్లూర్, అయిలాపూర్ మీదుగా యూసుఫ్ నగర్ వరకు ఎనిమిది కిలోమీటర్ల మేర తార్ డబుల్ రోడ్డు వేస్తున్నారని ఆయన తెలిపారు. ఇటీవల వరకు రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారని ఈ డబల్ రోడ్డు వేయడంతో ఈ రోడ్డు మార్గం ద్వారా వెళ్లే వారికి ప్రయాణ సమయం చాలా తగ్గుతుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## మాస్ట్రో కళాశాలలో మెహందీ వేడుకలు

**సూర్య -కోరుట్ల**

పట్టణంలోని మాస్ట్రో బాలికలజూనియర్ కళాశాలలో గురువారం ఆషాడమాసం సందర్భంగా విద్యార్థినీలు మెహందీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మన సంస్కృతి ప్రతి బింబించేలా గోరింటాకుతో అందంగా ఒకరినొకరు అలంకరించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ఆకుల రాజేష్ మాట్లాడుతూ ఆషాడ మాసంలో నిర్వహించే ఈ మెహంది వేడుకలు మన సంస్కృతిని, మన ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయని అన్నారు.

## అంజన్న స్వామిని దర్శించుకున్న కల్వకుంట్ల

**సూర్య -కోరుట్ల**



జగిత్యాల జిల్లా మల్యాల మండలం, కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో అంజన్న స్వామిని గురువారం కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు .అనంతరం స్వామివారిని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించి ఘనంగా సన్మానించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట నాయకులు తదితరులు ఉన్నారు.

**సాయిబాబాను దర్శించుకున్న ఎమ్మెల్యే**

కోరుట్ల పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బాబా దేవాలయంలో జరుగు పలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు స్వామివారి తీర్థప్రసాదాలను అందించి, సన్మానించారు. ఆయన వెంట కోరుట్ల బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ ,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాశిరెడ్డి మోహన్ రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కృష్ణారావు

**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిట్టుమిల్లి రంజిత్ గుప్తా పెద్దమ్మ మణెమ్మ ఇటీవల మృతి చెందగా గురువారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మృతురాలి ఇంటికి వెళ్లి రంజిత్ గుప్తా తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈయన వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, అల్లాడి శ్రీనివాస్, నేతి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్**

గురువారం శయన ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువాడి కృష్ణారావు కోరుట్ల పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు, వేద మంత్రాలతో ఆశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మున్సిపల్ కౌన్సిలర్ లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ,ఆడెపు కమల మధు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని పైడిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గత కొన్ని సంవత్సరాలుగా బోధిస్తున్న ఉపాధ్యాయులు బదిలీలపై వెళ్ల డంతో గురువారం వారిని పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు తోటి ఉపాధ్యాయులు ఆత్మీయ వీడ్కోలు జరిపారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఉపాధ్యా యులు అంబటి వెంకటరాజం, శ్రీనివాస చారి, పసియుద్దిన్, చాంది ఖాన్ ,అంజయ్య , నల్లమల సుధాకర్ ,రాజేశం, రికార్డ్ అసిస్టెంట్ శంకర్ లను గ్రామ ప్రజలు పైడిమడుగు ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్, గ్రామ సభ్యులు, వీడిసి అభివృద్ధి కమిటీ వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు %ఎష్ట%. ఆనంద్ పైడిమడుగు ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ సభ్యులు సత్యం రెడ్డి ఆడెపు గణేష్ ,అండ్ వీడీసీ చైర్మన్ నరేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గడి కొప్పుల మాధురి గోపాల్ మాజీ గ్రామ సర్పంచ్ బ్రహ్మ భీమారెడ్డి . ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు శ్రీమతి కాసోజిలక్ష్మి .పిన్నెం శెట్టి శంకర్, గాంధారి శ్రీనివాస్ ,పెద్ది గంగారెడ్డి ,తిరుపతి గౌడ్, జనార్ధన్, భీమరాజు లు పాల్గొన్నారు.

## పిల్లలను అంగన్వాడి లో చేర్పించాలి..

**సూర్య మెట్‌పల్లి:-**

ఐదేళ్ల లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రం లో చేర్పించాలని 6వ వార్డు అంగన్వాడి టీచర్ మాదస్తు పద్మ తల్లిదండ్రులకు సూచించారు. గురువారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఐదేళ్ల లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రం కు పంపించాలని అవగాహన కల్పించారు.



# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 19 జూలై 2024




## మంత్రుల పర్యటనకు విస్తృతంగా ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

జూలై 19న జిల్లాలోని ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో జరుగనున్న మంత్రుల పర్యటనకు విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల మండలంలోని కొలనూరు, కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాతుపల్లి, కాల్వ శ్రీరాంపూర్ గ్రామాలలో మంత్రుల పర్యటన సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, డీసీపీ ఎం.చేతనతో కలిసి పరిశీలించారు. ఓదెల - కొలనూరు రోడ్డు మార్గం, ఓదెలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెద్దరాతుపల్లి గ్రామంలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రదేశం, రెడ్డి గార్డెన్స్ ను కలెక్టర్ పరిశీలించారు. పెద్దపెల్లి జిల్లాలో జూలై 19న శుక్రవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ



మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లతో కూడిన మంత్రుల బృందం పర్యటించనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. ఉదయం హెలికాప్టర్ ద్వారా మంత్రుల బృందం పెద్దపల్లి లోని ఓదెల మండలం కొల నూరు గ్రామానికి చేరుకుంటారని, ఓదెల కొలనూరు మధ్య నిర్మించిన రోడ్డును, కొలనురు గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రుల బృందం ప్రారంభిస్తుందని తెలిపారు. అనంతరం కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని పెద్దరాతుపల్లి గ్రామంలో నిర్మించతల పెట్టిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులకు మంత్రుల బృందం శంకుస్థాపన చేస్తుందని, రెడ్డి గార్డెన్స్ లో ఆయిల్ పామ్ రైతులతో మంత్రుల బృందం భేటి జరుగుతుందని అన్నారు. అనంతరం మంత్రుల బృందం రైతు భరోసా సమావేశానికి హాజరయ్యేందు కు కరీంనగర్ బయలుదేరి వెళతారని పేర్కొన్నారు. జిల్లాలో మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విధ్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

**- పెద్దపల్లి సీఐ కృష్ణ.**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



విధ్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పెద్దపల్లి సీఐ కృష్ణ తెలిపారు. పెద్దపల్లి మధర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం డ్రగ్స్ వద్దు ప్రాణం ముద్దు అవగాహన కార్యక్రమాన్ని పెద్దపల్లి పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ కృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. జీవితంలో విద్యార్థి దశ ఏంతో కీలమని, భవిష్యత్ లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. వ్యసనాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అవగాహన కల్పించారు. చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఎస్సై మల్లేష్, ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పై రైతులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్...

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ముఖ్యమంత్రి చేతుల మీదుగా మొదటి దఫా ఒక లక్ష రూపాయల వరకు పంట రుణమాఫీ పథకము ప్రారంభం సందర్భంగా పెద్దపల్లి మండలం రాఘవాపూర్ రైతు వేదిక లో రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . పెద్దపల్లి మండలం లో మొత్తం 3779 రైతులకు మొదటి దఫాలో రుణమాఫీ జరుగుతుందని, రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణాధికారులు , అన్ని బ్యాంకులలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లను సంప్రదించాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి అలివేణి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం అప్పన్నపేట్ చైర్మన్ చింతపండు సంపత్ , డైరెక్టర్లు, పెద్దపల్లి రాఘవాపూర్, అప్పన్నపేట్, పాలితం, కొత్తపల్లి, రాంపల్లి క్లస్టర్ యూనియన్ బ్యాంక్ , కేడీసీసీ బ్యాంక్ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారి సువర్చన రైతులు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని కొత్తపల్లి గ్రామంలో రోడ్డు పై నీరు నిలిచి బురదమయం అయింది. దీనితో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఎంపీవో సుదర్శన్ గురువారం పరిశీలించి రోడ్డు పై ఉన్న మట్టి బురద ను ట్రాక్టర్ సహాయం తో తొలగించి కంకర చిప్స్ పోయించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.

## రైతు ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకే రుణ మాఫీ

**- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రైతుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తుందని పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంలో మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం రైతు వేదికలో నిర్వహించిన సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే రూ 31 వేలకోట్ల రైతుల రుణమాఫీ చేసిన దాఖలాలు ఇప్పటివరకు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతుల పక్షానే ఉంటూ రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు గాజునవేన సదయ్య, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, ఏఓ నాగార్జున, ఏఈఓ లు రమేష్, రాజు ,శ్రీనివాసరెడ్డి, పూర్ణచందర్, ఈశ్వర్ రెడ్డి నాయకులుచేతి ధర్మయ్య, ఎండి మునీర్ , పొన్నమనేని దేవేందర్ రావు, మీద సత్యనారాయణ రెడ్డి,ఎండి సజ్జు,బంగారు రమేష్, అల్లం దేవేందర్ ,రావి సదానందం, పోశాల సదానందం గౌడ్, వాటికం శంకర్ గౌడ్, పొట్యాల మొండయ్య, ఓరుగంటి కొమురయ్య గౌడ్, ఎండి కలిమోద్దీన్,సబ్బని రాజమల్లు, పనస మల్లయ్య, మేడి అశోక్ గౌడ్, పోలు దాసరి స్వామి, రానవెన రవి, కొండిల్ల ప్రశాంత్, ఆయా గ్రామాల రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటన సందర్భంగా ప్రటిష్ఠ బందోబస్తు ఏర్పాటు.

**- పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పోత్కపల్లి, కాల్వ శ్రీరాంపూర్ మండలా ల పరిధిలోని కొలనూర్, పెద్దరాత్ పల్లి, కాల్వ శ్రీరాంపూర్ ప్రాంతాలలో రాష్ట్ర మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు,తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి,పోన్నం ప్రభాకర్ ల పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం పెద్దపల్లి కలెక్టర్ శ్రీహర్ష, పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్ లతో కలిసి హెలిప్యాడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం, ఆయిల్ ఫ్యాక్టరీ ఫౌండేషన్ ప్రాంతం, రెడ్డి ఫంక్షన్ హాల్ లోని పబ్లిక్ మీటింగ్ ప్రాంతాలను పరిశీలించి పోలీసు అధికారులతో బందోబస్తు ఏర్పాటు లపై సమీక్షించి అధికారులకు హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్, శిల పలకాల ప్రారంభోత్సవాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించినందుకు తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్య అతిథులు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చుడాలని, అధికారులకు భద్రతాపరమైన ఆదేశాలు, సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.




## విద్యార్థి యువజన సంఘాల నిరసన....

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం ముందు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో గ్రూపు -2 వాయిదా వేయాలని, గ్రూపు -2, గ్రూపు -3 పోస్టులు పెంచాలని నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్ జిల్లాల ప్రశాంత్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ మౌర్య లు మాట్లాడుతూ గ్రూప్- 2 గ్రూప్- 3 పరీక్షలను వెంటనే వాయిదా వేయాలని నోటిఫికేషన్ లు వెను వెంటనే ఇస్తూ ప్రస్తుతం డీఎస్సీ పరీక్ష రాస్తున్న సమయంలోనే గ్రూప్ -2 గ్రూప్- 3 హాల్ టికెట్లు ఇవ్వడం ఒకే తేదీల్లో పరీక్షలు పెట్టడం నిరుద్యోగులను మోసం చేయడమే అని అన్నారు. ఖాళీగా ఉన్న గ్రూప్ -2 గ్రూప్ -3 పోస్టులను పెంచి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించి ఎన్నికల ముందు ఎలాగైతే గ్రూప్-3 పరీక్షలను వాయిదా వేశారో అలాగే ఇప్పుడు కూడా నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వం సామరస్యంగా ఉండాలని వారు కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రూప్ -2 పరీక్షలు డిసెంబరు నెలా వరకు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో నిరుద్యోగులను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు గద్దల సిద్దార్థ నాయకులు రోషన్, రాజు డివైఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మానవుని మనుగడకు చెట్లు దోహదపడతాయి

**- మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ దాసరి మమత రెడ్డి**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని 21వ వార్డు శాంతినగర్ లో చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి చేతుల మీదుగా ఇంటింటికి పండ్ల మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ మానవ మనుగడకు ముఖ్యమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లు అని చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నాటిన మొక్కలను సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ అనిల్ కుమార్, నర్సరీ ఇంచార్జ్ సదానందం, మెప్మా ఆర్ పి అజ్మీత,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫర్ ఖాన్ పెట్ గ్రామంలో రీజనల్ వ్యాధులపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించారు. గురువారం గ్రామంలో అధికారులు డ్రై డే నిర్వహించి, నిల్వ మీరున్న ప్రదేశంలో ఆయిల్ బాల్స్ వెదజల్లి అనంతరం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ ఆరేల్లి లక్ష్మణ్, సతీష్ కుమార్, పంచాయతి కార్యదర్శి కవిత, స్వరూప, సదానందం ,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యం కోసమే శిక్షణ తరగతులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలలో చైతన్యం తేవడం కోసమే శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జూపాక ఉమామహేశ్వర్ తెలిపారు. ఈనెల 21 న పెద్దపల్లి లోని కునారం రోడ్డులో గల ఆర్కే గార్డెన్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. దళిత బహుజన వర్గాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని శిక్షణ తరగతులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. వివరాలకు సెల్ నెంబర్ 97038 38970 లో సంప్రదించాలని జూపాక ఉమామహేశ్వర్ తెలిపారు.

# రుణమాఫీ ప్రక్రియ దేశ చరిత్రలో చారిత్రాత్మకం

## -ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి

**సూర్య, రాయికల్**



రైతులకు ఏక కాలంలో 2 లక్షలు రుణమాఫీ చేయడం అనేది దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లికించదగ్గ అంశమని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి అన్నారు.రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ కి రైతులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని చెప్పడానికి ఇంతకు మించిన నిదర్శనం ఏముంటుందని అన్నారు. రాహుల్ గాంధీ వరంగల్ లో జరిగిన రైతు సంఘర్షణ సభలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని,అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు రైతులందరూ బ్యాంకులకు వెళ్లి రెండు లక్షల రూపాయల వరకు రుణాలు తీసుకోండి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని రైతు రుణాలు మాఫీ చేస్తుందని భరోసా ఇచ్చిన సందర్భాన్ని గుర్తు చేశారు.ఇచ్చిన మాట ప్రకారం నేడు ప్రజా ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని అన్నారుఆగష్టు 15 లోగా రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తుందని ఆయన అన్నారు.ఇది రైతులు సగర్వంగా సంబురం చేసుకోవాల్సిన సందర్భం అని అన్నారు. రైతన్నల రుణమాఫీ సంబురాలతో రాష్ట్రమంతా పండుగ వాతావరణం సంతరించుకున్నదని, అన్నదాతలు ఆనందోత్సాహాలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఒక రైతుకు రెండు పంటలకు కలిపి 6000 రూపాయలు మాత్రమే ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ ఒక ఎకరానికి 7500 ఇస్తదని గుర్తు చేశారు రైతులకు ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్న విద్యుత్ సిబ్బందిని జీవన్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్, ఏ ఈ ఓలు, విద్యుత్ శాఖ డి ఈ టెక్నికల్ గంగారం,విద్యుత్ శాఖ ఏడిఈ హరీష్, రాయికల్ ఏ ఇ అర్జున్, విద్యుత్ సిబ్బంది రమేష్ బాబు, గిర్మాజీ, కుమార్, గంగరాజు,శేఖర్ ఫాక్స్ చైర్మన్ లు రాజలింగం, దీటి రాజరెడ్డిమాజీ, ఫాక్స్ వైస్ చైర్మన్ బత్తుల దేవయ్య, సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ వార్డు సభ్యులు, కొప్పుల దేవయ్య, ముజాస్, అల్లీపూర్ రైతు సంఘం అధ్యక్షుడు అత్తినేని శంకర్ వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఋణ మాఫీ పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**సూర్య చొప్పదండి**



తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఊరట కలిగించేలా గతంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయల వరకు ఉన్న వ్యవసాయ ఋణాలను మాఫీ చేయడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు, రైతులు హర్షం చేశారు.సిఎం రేవంత్ రెడ్డి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భం గా మండల కాంగ్రెస్ నేతలు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం టపాకాయలు కాల్చి స్వీట్ల పంపిణి చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభు త్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీలను ఒక్కొకటిగా అమలు చేయడంతో పాటు ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు ఋణమాఫీ ప్రక్రి యను మాట ఇచ్చిన కన్నా ముందే లక్షలోపు వ్యవసాయ ఋణాలను మాఫీ ప్రక్రియ అమలు చేయడం గర్వకారణం అన్నారు.ఋణ మాఫీ ప్రక్రియ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చూపిస్తుందన్నారు. త్వరలోనే మిగిలిన రైతుల ఖాతాల్లో కూడా డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,శ్రేణులు, రైతులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో నడుస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరిస్తుందని టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే పనులు చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చి మహిళలను ఆదుకున్నారని, రైతులకు రుణమాఫీ మూడు విడతల్లో చేసి సీఎం రేవంత్ రెడ్డి రైతుల ప్రయోజనాలు కాపాడాడని అన్నారు. ఇతర పార్టీల కన్నా కాంగ్రెస్ పార్టీ రైతుల మేలుకోరేదని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తిప్పారపు భువన చంద్ర, ఎర్ర కుమార్, రెంటాల లింగయ్య, బత్తుల రాజలింగం, ప్రజాసంఘాల నాయకులు అరుకుటి విష్ణు లు పాల్గొన్నారు.

## రైతు వేదికలో రైతు రుణమాఫీ సంబరాలు

**సూర్య, ఇల్లందకుంట**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏకకాలంలో రెండు లక్షల రుణ మాఫీ హామీలో భాగంగా గురువారం లక్ష వరకు రుణమాఫీ కి సంబంధించిన డబ్బులను రైతుల ఖాతాలోకి జమ చేస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా రైతులతోని వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెటుకున్నందుకు మండలంలోని రైతు వేదిక వద్ద రైతులు సంబరాలు జరుపుకున్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రజిత, వ్యవసాయ విస్తరణ అధికారులు తిరుపతి, రాకేష్, సంపత్, మమత, రైతులు పాల్గొన్నారు.

## భీమ్ ఆర్మీ కరీంనగర్ జిలా అధ్యక్షుడిగా ఉప్పులేటి నరేష్ నియామకం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ వి పార్కు హోటల్లో ఎలగందుల అనిల్ కుమార్ అధ్యక్షతన భీమ్ ఆర్మీ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ రావణ్ ఎంపీ నగీన ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా భీమ్ ఆర్మీ నూతన అధ్యక్షులుగా వచ్చునూరు గ్రామానికి చెందిన ఉప్పులేటి నరేష్ ని నియమించడం జరిగింది. ఎలగందల అనిల్ కుమార్ ను రాష్ట్ర కార్యదర్శిగా, బోయిని ముఖేష్ కుమార్ ను విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులుగా బోయిని శివ ను మానకొండూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది.భీమ్ ఆర్మీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియామకమైన ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో భీమ్ ఆర్మీ నీ బలోపేతం చేస్తానని చెప్పడం జరిగింది.దళితులపై జరుగుతున్న దాడులను ఆకృత్యాలను ఎప్పటికప్పుడు భీమ్ ఆర్మీ పక్షాన పోరాటం కొనసాగిస్తానని చెప్పడం జరిగింది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అభివృద్ధికి రైతుల విద్యార్థుల నిరుద్యోగుల సమస్యలపై విస్తృతమైన పోరాటం చేస్తామని చెప్పడం జరిగింది. మహనీయుల ఆశయలు, కలలు కన్నా సమాజాన్ని నిర్మించడం కోసం అహర్నిశలు కృషి చేస్తామని అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తామని భీమ్ ఆర్మీ పక్షాన సమాజ సేవకై ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ స్టేట్ సెక్రటరీ లక్ష్మీనారాయణ రాష్ట్ర నాయకులు సురేష్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫిపై సంబురాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద రైతులు, నాయకులతో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ కలిసి రుణమాఫి సంబరాల్లో పాల్గొని ముఖ్యమంత్రి,మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం చేసి,రైతులకి మిఠాయి తినిపించినారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు కాంరెడ్డి రాంరెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, చామనపల్లి గ్రామ అధ్యక్షులు శంకరయ్య,రైతులు,రైతు సమన్వయ నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏకకాలంలో 2 లక్షల రైతు రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య కరీంనగర్ టౌన్**



ఏకకాలంలో రూ.2 లక్షల రూపాయలు రైతు రుణ మాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ ల చిత్ర పటాలకు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాలాభిషేకం అనంతరం మాట్లాడుతూ ఒకేసారి ముప్పై ఒక్కవేల రూపాయల రుణాలను మాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు.వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ రైతులకు ఇచ్చిన హామీని అమలు పరచి చూపించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిది అని కోమటిరెడ్డి అన్నారు.ఇప్పటికే వివిధ సంక్షేమ పథకాల ద్వారా దాదాపు ముప్పైవేల కోట్లరూపాయల వరకు ప్రజలకు అందాయని,ఈ రుణమాఫీ ద్వారా ఇంకొక ముప్పై వేల రూపాయలు అందుతున్నాయని మొత్తంగా ఆరు నెలల పాలనలో అరవై వేల కోట్ల రూపాయలు ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడం చాలా గొప్ప విషయమని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్, ఆకారపు భాస్కర్ రెడ్డి,అబ్దుల్ రెహమాన్,ఖమ్రొద్దిన్,కుర్ర పోచయ్య, షబానా మహమ్మద్,ఊరడి లత,ముల్కల కవిత,జ్యోతి రెడ్డి,మెతుకు కాంతయ్య, హసీనా,పెద్దిగారి తిరుపతి,కీర్తి కుమార్,మూల రవీందర్ రెడ్డి,మూల జైపాల్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దాసరి నర్సింహ రెడ్డి,మాసుంఖాన్,అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై రైతుల సంబరాలు

**సూర్య మేడిపల్లి**



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన 2లక్షల రుణమాఫీ హామీలో భాగంగా రతు రుణమాఫీ పథకాన్ని మొద´టి విడత లక్ష లోపు రైతు రుణ మాఫీ ని గురువారం రోజు రైతు ఖాతాలో జమ చేసిన సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రంలోనీ రైతు వేదికలో రుణమాఫీ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,ఆర్ డీ ఓ ఆనంద్ కుమార్,వ్యవసాయాధికారి వాణి,తహసీల్దార్ లు వసంత, రవి కిరణ్,ఎంపిడిఓ పద్మలత,మేడిపల్లి,బీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తాజా మాజీ ఎంపీటీసీలు,తాజా మాజీ సర్పంచ్ లు,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ లో విడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేధికలో రైతులతో పరస్పర చర్చలలో భాగంగా రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం పటాకులు పేల్చి, భాణ చంచాలు కాల్చి రైతులు సంబరాలు చేసుకొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

**సూర్య ధర్మపురి**



తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను గురువారం ధర్మపురిలోని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఆశా వర్కర్లు గతంలో చేసిన15 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు, 2024 ఫిబ్రవరి 9 న ఆరోగ్య కమిషనర్, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వినతి పత్రంలో కోరారు. స్పందించిన లక్ష్మణ్ కుమార్ సంబంధించిన ప్రతి విజ్ఞప్తిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణంలోని వాసవి కల్యాణ భవనంలో గంజాయి, మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సును ఆవోపా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కావొద్దని, వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసుకో వొద్దన్నారు. ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా తమ తల్లీ తండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సైలు ఈ కిరణ్ కుమార్, శ్వేతా మండ ల ఎంఈఓ గంగుల నరేష్, పట్టణ ఆర్యవైశ్యం అధ్యక్షడు మోటురి రాజు, కార్యదర్శి కోశాధికారులు. ఆవోపా అధ్యక్షుడు కోటగిరి మహేష్, ఆయా కాలేజీల ప్రిన్సిపల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందేలా పకడ్బందీ చర్యలు

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ -ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు**

**-ప్రతి రోజూ వ్యవసాయ సహకార సంఘాల ద్వారా జరిగే రుణమాఫీ వివరాలను అందించాలి**

**-రైతు రుణమాఫీ పై బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీ పై బ్యాంకర్లుతో సమీక్ష నిర్వహించి జిల్లాలో ఉన్న రైతు రుణాల వివరాలు బ్యాంకుల వారీగా, వ్యవసాయ సహకార సంఘాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మొదటి విడత కింద మన జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న 23 వేల 986 మంది రైతుల రుణాల సొమ్మును ప్రభుత్వం ఈ రోజు జమ చేస్తుందని, సంబంధిత రైతులకు రైతు రుణమాఫీ సొమ్ము చేరేలా బ్యాంకులు వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.మొదటి దశలో జరుగుతున్న రుణమాఫీ లబ్ధిదారుల జాబితా, పూర్తి స్థాయి లబ్ధిదారుల జాబితాతో లీడ్ బ్యాంకు మేనేజర్ బ్యాంకు వారీగా రీకన్సైల్ చేయాలని, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు పూర్తి స్థాయిలో బ్యాంకులు సమాచారం అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని, వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకుల ద్వారా రైతులు చేసిన రుణాలను సైతం ప్రభుత్వం మాఫీ చేస్తుందని, ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ సొమ్ము వినియోగం పై, ఫెయిల్డ్ ట్రాన్సాక్షన్ వివరాలు ప్రతిరోజు రిపోర్టును అధికారులు అందజేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ తరపున సీనియర్ అధికారిని జిల్లాలో రుణమాఫీ గురించి వివరాలు అధికారిగా కేటాయించి ప్రభుత్వం విడుదల చేసిన సొమ్ము సాఫీగా రైతులకు చేరేలా చూడాలని, ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి రుణమాఫీకి సంబంధిత వచ్చే ఫిర్యాదులను 30 రోజులలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్.డి.ఎం.మల్లికార్జున్, డి.ఏ.ఓ. భాస్కర్, యు.బి.ఐ,ఏ.జి.ఎం.సురేష్, ఎస్.బి.ఐ, చీఫ్ మేనేజర్ రామచంద్రుడు, కే.డి.సి.సి,డి.జి.ఎం. రోహిణి, టీ.జి.ఎం.అర్.ఓ, రవి, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఊరూరా రుణమాఫీ సంబరాలు

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో రైతన్నలు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసినందుకు సంబరాలు జరుపుకున్నారు.అలాగే మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, రైతులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2022 మే 6న వరంగల్లో జరిగిన సభలో రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ హామీ ఇచ్చారు. ప్రజా సర్కార్ అధికారంలోకి రాగానే ఇప్పుడు రైతు రుణమాఫీ హామీని అమలు చేసిందని, ఉమ్మడి రాష్ట్రంలో 2004 సంవత్సరంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రాజశేఖర్ రెడ్డి ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తే ఇప్పటి కాంగ్రెస్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో రుణమాఫీ కాబోతుండడంతో రైతుల్లో ఆనందం వెల్లి విరుస్తున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో 31 వేల కోట్ల రైతులకు రుణమాఫీ చేసి సరికొత్త రికార్డు నెలకొల్పిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్,మాజీ జడ్పీటీసీ పుర్మాని మంజుల రామలింగారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ పెద్దూరు తిరుపతి,మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము,మాజీ ఏఎంసీ చైర్మన్ లింగం రాణి, జూపల్లి రాజేశ్వరరావు, మోర రాజు, సుద్దాల శ్రీనివాస్ గౌడ్, మచ్చ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ

**సూర్య సిరిసిల్ల టౌన్**



అసంపూర్తిగా మిగిలిన మహిళ సంఘ భవన నిర్మాణానికి కౌన్సిలర్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు.సిరిసిల్ల 8వ వార్డు పెద్దూరులో మహిళా సంఘాల సౌలభ్యం కోసం నిర్మాణం చేసిన భవనం అసంపూర్తిగా మిగలడంతో,పూర్తి నిర్మాణానికి ఈరోజు మరో అడుగు ముందుకేసారు.కౌన్సిలర్ చెన్నమనేని కీర్తి కమలాకర్ రావు ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపీ నిధుల సహకారంతో నిర్మాణం పూర్తి చేసేందుకు పనులను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. భవన నిర్మాణాన్ని పూర్తి చేయడానికి మరికొంత ఆర్థిక సహాయం అవసరమని,ఈ విషయాన్ని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా పూర్తి భవన నిర్మాణానికి ప్రభుత్వం తరపున సహకారం అందేలా కృషి చేస్తానని చెప్పినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెన్నమనేని కమలాకర్ రావు,మాజీ సర్పంచ్ రాకం రమేష్, తిరుపతి గౌడ్,కాసారం నరసయ్య,మహిళాసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుంది

**- కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**

కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని, ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసి రైతు పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ నిలుపుకుందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తూ ఈరోజు రైతుల ఖాతాలో జమ చేయడానికి హర్షిస్తూ సిరిసిల్లాలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నేతలు రైతులతో కలిసి సంబరాలు నిర్వహించారు.టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేపట్టారు.అనంతరం బైక్ ర్యాలీగా చంద్రంపేట రైతు వేదిక వరకు ఆనందోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఎన్నికల ముందు వరంగల్ సభలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన విధంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడం హర్షనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 32 వేల కోట్ల రుణమాఫీ జరుగుతుందన్నారు దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి రుణమాఫీ చేశారని,ఆతర్వాత మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే రుణమాఫీ జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రైతులను మోసం చేసిందన్నారు.గత ప్రభుత్వ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తు%శీ% దన్నారు.ప్రజా పాలన కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని రైతు భరోసా కోసం రేపు కరీంనగర్ లో రైతులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు కేకే తెలిపారు.రైతులను కాపాడితేనే దేశాన్ని కాపాడి నట్లుగా కాంగ్రెస్ పార్టీ భావిస్తుందని అన్నారు. రుణమాఫీ సాధ్యం కాదన్న హరీష్ రావు ఆగస్టు 15 తర్వాత స్పీకర్ ఫార్మేట్లో తన రాజీనామాను సమర్పించాలని కేకే డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,నాగుల సత్యనారా యణ గౌడ్,సంగీతం శ్రీనివాస్,వైద్య శివప్రసాద్, కామనీ వనిత,వెలుముల స్వరూప,మ్యాన ప్రసాద్, బొప్ప దేవయ్య,ఆకునూరి బాలరాజు,సూర దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చండీ మహాయాగ కరపత్ర ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగాలని,మార్కండేయ దేవాలయం నిర్మాణం పూర్తి కావాలని కోరుతూ లోక కళ్యాణార్థం చండీయాగం తలపెట్టగా దీనికి సంబంధించిన కరపత్రాన్ని ఈరోజు ఆవిష్కరించారు.సిరిసిల్ల పద్మశాలి సంఘ భవనంలో సిరిసిల్లలో ప్రస్తుతం ఉన్నటువంటి వస్త్ర పరిశ్రమ ఇబ్బందులు తొలగాల ని,ప్రజల సంక్షేమం కోసం,లోక కళ్యాణార్థం, మార్కండేయ దేవాలయ నిర్మాణం త్వరగా పూర్తి కావాలనే సంకల్పంతో సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించబోయే శ్రీ చండీ మహా యాగం కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. యాగ నిర్వహణ కొరకు కమిటీని వేయడం జరిగింది.అనంతరం మార్కండేయ దేవాలయ ఆవరణలో చండీయాగం కొరకు ఏర్పాట్ల పరిశీలించారు.శ్రీ చండీ యాగాన్ని విజయవంతం చేయాలని ఇందులో పాల్గొనే దంపతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకట రమణ,మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,టెక్స్ టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి,పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మండల సత్యం,యువజన సంఘం అధ్యక్షులు గుండ్లపల్లి పూర్ణచందర్,మహిళా సంఘం అధ్యక్షురాలు కాముని వనిత,పట్టణ సంఘం ఉపాధ్యక్షులు మోర రవి,గాజుల బాలయ్య,యాగ నిర్వహణ కమిటీ సభ్యులు గుండ్లపెల్లి శ్రీనివాస్,బొల్లి రామ్మోహన్,గాజుల నారాయణ,సంగీతం శ్రీనివాస్,అన్నల్ దాస్ వేణు, ఆడెపు భాస్కర్,ఏనుగుల ఎల్లయ్య,కొండి సురేందర్,మాదాసు శ్రీనివాస్,పద్మ పురోహితులు ఆడెపు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లులను చెల్లించాలి

**- బొడ్డు దేవయ్య**

**సూర్య సిరిసిల్ల టౌన్**



గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులను చెల్లించాలని లేకుంటే మాజీ సర్పంచుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డు దేవయ్య తెలిపారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డు దేవయ్య మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలు ఉండగా అట్టి గ్రామ పంచాయతీలకు 2019 సంవత్సరంలో ఎన్నిక ద్వారా ఎన్నికైన సర్పంచులు గ్రామ అభివృద్ధి కోసం లక్షల రూపాయలు అప్పులు తీసుకొచ్చి పెట్టుబడులు పెట్టారని బిల్లులు రాక బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతోమంది అప్పుల పాలయ్యారని అన్నారు.కొంతమంది సర్పంచులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని గుర్తు చేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచన చేసి సర్పంచ్ లకు రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని వారు కోరారు.మాజీ సర్పంచ్ లకు రావలసిన పెండింగ్ వేతనాల కోసం భవిష్యత్ పోరాటానికి సిద్ధమవుతామని అన్నారు. ఈ విలేకరుల సమా వేశంలో జిల్లా అధ్యక్షులు మిర్యాలకర్ శ్రీనివాస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ రెడ్డి మల్లారెడ్డి,రాష్ట్ర అధికార ప్రతినిధి సంపనూరి మల్లేశం గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు దేవుని సుజాత నరసయ్య,జిల్లా కార్యదర్శి నారాయణ,నియోజక వర్గం అధ్యక్షులు పిట్టల వెంకటేష్,వేములవాడ మండల అధ్యక్షులు దొంతి మల్లారెడ్డి,బామ్మగారి హర్ష రాములు,రామ చంద్రం,మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ లో జీఎస్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండల కేంద్రంలో జిఎస్టి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.వాణిజ్య వ్యాపార దుకాణాలు గురువారం రోజున బంధు ఉన్నాయి.విషయం ఏమని జీఎస్టీ అధికారులను వివరణ అడగగా ప్రతి షాప్ సంవత్సరం లోపు 20 లక్షల ఆదాయం సంపాదిస్తే అందులో 2 వేల రూపాయలు ప్రభుత్వానికి జీఎస్టీ కట్టాలని అధికారులు సూచించారు.మరోసారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించినప్పుడు దుకాణాలు బంద్ చేసి వుంటే ఆ దుకాణాన్ని సీజ్ చేస్తామని అన్నారు.లైసెన్స్ లు లేని ప్రతి దూకాణ దారుడు లైసెన్స్ లు తీసుకోవాలని అన్నారు.

# రెండో రోజు పిచ్చి కుక్క స్వైర విహారం

## - 9 మందికి గాయాలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలో ప్రజలపై వీధి కుక్క దాడులు రెండవ రోజు కొనసాగాయి. బుధవారం జమ్మికుంట నుండి వచ్చిన ఒక వెర్రి కుక్క హుజురాబాద్ పట్టణంలో సుమారు 25 మందిని కరిచి తీవ్రంగా గాయపరిచిన విషయం విధితమే. గురువారం తెల్లవారుజామున పారిశుద్ధ్య విధులకు వెళ్తున్న గాంధీనగర్ కు చెందిన పర్లపల్లి భాగ్య, మాడుగుల విజయలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. సానిటరీ సూపర్ వైజర్ ఆరెల్లి రమేష్ ను సైతం కుక్క దాడి చేసి కరవడంతో గాయపడ్డాడు. అలాగే మామిండ్లవాడలో ఇరువురు పారిశుద్ధ్య సిబ్బందిని కరిచి తీవ్రంగా గాయపరిచింది. మరో నలుగురిని గాయపరిచింది. కాగా పిచ్చి కుక్క డిసిఎంఎస్ కాంప్లెక్స్ నుండి గాంధీనగర్ వైపు వెళ్తుండగా మున్సిపల్ సిబ్బంది, కుక్కలు పట్టే ప్రత్యేక సిబ్బంది దానిని పట్టుకొని తరలించారు.




గాంధీనగర్ కు చెందిన ఇద్దరిని ఏరియా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స జరిపి వరంగల్ ఎంజీఎంకి పంపించారు. మామిండ్లవాడలో గాయపడ్డ ఇద్దరికీ పల్లె దవఖానలో ప్రథమ చికిత్స చేశారు.

**భయభ్రాంతులలో ప్రజలు....**

బుధ, గురువారాల్లో హుజురాబాద్ పట్టణంలోని పలు వీధుల్లో సుమారు 35 మందిని పిచ్చికుక్క గాయపరిచిన సంఘటనతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆరుబయట ఉన్న వారిని కాకుండా, వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్తున్న వారిని కూడా పిచ్చికుక్క వదలకుండా కరవడంతో వారికి తీవ్ర గాయాలు కావడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. కాగా గురువారం చిన్న పిల్లలను పాఠశాలలకు పంపడానికి తల్లిదండ్రులు భయపడ్డారు. ఇప్పటికైనా మున్సిపల్ పాలకవర్గం, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**కుక్కలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు....**

**మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక...**

రెండు రోజులుగా హుజురాబాద్ పట్టణంలో ప్రజలను ఇబ్బందులు పెడుతున్న కుక్కల బాధలు తొలగించేందుకు ప్రత్యేక బృందాలను రప్పించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక తెలిపారు. వరంగల్ అమరావతి నుండి కుక్కలను పట్టేందుకు ప్రత్యేక వ్యక్తులు వచ్చినందున ప్రజలు తాము పెంచుకునే కుక్కలను బయటకు పంపరాదని ఆమె కోరారు.

# రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

## -సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు -మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామాకు సిద్ధం కావాలి

## -ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి, మిఠాయిలు ఒకరినొకరు తినిపించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తెలంగాణ రైతన్న చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన రోజని, నేటి నుంచి అన్నదాతల ఖాతాల్లో రుణమాఫీ సొమ్ము జమ కావడం జరుగుతుందని తెలిపారు. నాడు వరంగల్ వేదికగా జన నాయకుడు రాహుల్ గాంధీ హామీ మేరకు నేడు ప్రజా పాలనలో ప్రజా నాయకుడు రేవంత్ రెడ్డి రుణమాఫీ అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సాయంత్రం ఎన్టీపీసీ లో ఎఫ్.సి.ఐ క్రాస్ రోడ్ నుండి మేడిపల్లి సెంటర్ వరకు ట్రాక్టర్లతో జరిగిన ర్యాలీలో ఎమ్మెల్యే రాజ్



ఠాకూర్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో 11.42 లక్షల మంది రైతులకు రూ.7 వేల కోట్లను ప్రభుత్వం జమ చేయడం జరుగుతుందని, ఈ నెలాఖరులో రెండవ విడత, వచ్చేనెల మొదటి వారంలో మూడో విడత రుణమాఫీ నిధులు రైతుల ఖాతాలో జమ కావడం జరుగుతుందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు రూ.31 వేలకోట్ల తో రుణమాఫీ చేయడం జరుగుతుందని, గత ప్రభుత్వం రైతులను మోసం చేస్తే తమ ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీ చేయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రైతు రుణ మఫీ చేస్తే రాజీనామా చేస్తానని చెప్పిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ నేత హరీష్ రావు ఇచ్చిన మాట ప్రకారం తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర సచివాలయం నుండి రుణమాఫీ పొందిన రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆయన సతీమణి మనాలి ఠాకూర్ తోపాటు పలు ప్రభుత్వ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు. లక్ష రూపాయల వరకు రుణమాఫీ పొందిన రైతులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల రుణమాఫీ చరిత్రాత్మకం

## - రుణమాఫీ పై ఆయుష్య హోమం. - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం దేశంలోనే చరిత్రాత్మకమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో ధూప దీప నైవేద్య రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయుష్య హోమం నిర్వహించారు.ఈ పూజా వేడుకల్లో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ధూప దీప నైవేద్య రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. రైతుల బాగు కోరే ముఖ్యమంత్రి



ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయుష్య హోమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధూప దీప నైవేద్య రాష్ట్ర అర్చక సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ %శ్రీ%సందర్భంగా పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా చరిత్రలోనే రైతులకు ఏకకాలంలో రూ 31 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలకు మింగుడు పడక అసత్య ప్రచారాలు చేస్తున్నారని ప్రతిపక్ష పార్టీలపై బండిపడ్డారు. రెండు లక్షల రుణమాఫీ పై గ్రామ గ్రామాన సంబరాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు గాజునవేన సదయ్య, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, నాయకులు మినుపాల ప్రకాష్ ,అంతటి అన్నయ్య గౌడ్, చేతి ధర్మయ్య, ఎండి మునీర్ , పొన్నమనేని దేవేందర్ రావు, బంగారు రమేష్, అల్లం దేవేందర్ ,రావి సదానందం, పొట్యాల మొండయ్య, ఓరుగంటి కొమురయ్య గౌడ్,సబ్బని రాజమల్లు, మేడి అశోక్ గౌడ్, పోలు దాసరి స్వామి, రానావెన రవి, కొండిల్ల ప్రశాంత్,తదితరులు ఉన్నారు.

# పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి..

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## - రైతు భరోసా సమావేశ ఏర్పాట్ల పరిశీలన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రైతు భరోసా స్కీంపై ప్రజాభిప్రాయ సేకరణకు రైతు భరోసా అమలుపై ఏర్పాటు చేసిన సబ్ కమిటీ బృందం శుక్రవారం పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో సమావేశం జరగనున్న బొమ్మకల్ బైపాస్ లోని వీ కన్వెన్షన్ హాల్లో చేపట్టిన ఏర్పాట్లను గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. వేదిక వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు తగిన సూచనలు చేశారు. సమావేశానికి హాజరుకానున్న రైతులు, రైతు ప్రతినిధులు, ప్రజాప్రతినిధులకు తగిన సీటింగ్ అరేంజ్మెంట్లు చేపట్టాలని ఆదేశించారు. దీంతోపాటు వీఐపీలు, ప్రెస్ వాళ్లకు లంచ్ కోసం చేపట్టిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా పై ప్రజా సేకరణ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపీలు ఎమ్మెల్యేలు హాజరుకానున్నారని తెలిపారు. రైతులు, రైతు ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు ఇబ్బందులు పడకుండా అధికారులు తగిన చర్యలు తీసుకో వాలని పేర్కొన్నారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)లక్ష్మీ కిరణ్, ఆర్డిఓ కే మహేశ్వర్, ఏడీఏ రణధీర్ రెడ్డి, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ నవీన్ కుమార్, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబం నుండి ఒక్కరికే రుణమాఫీ

## - కలెక్టర్ బి సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల**



ఒక కుటుంబం నుండి ఒక్కరికే రుణమాఫీ వర్తింపజేయాలని ప్రభుత్వం జి వో జారీ చేసిందని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో ప్రభుత్వ, ప్రవేట్ బ్యాంకింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవలే ప్రభుత్వం క్రాప్ లోన్ రుణమాఫీకి సంబంధించి రుణం తీసుకున్న వారికి రుణమాఫీ వర్తింపచేయాలని, విధి విధానాలు తప్పక పాటించాలని నిర్లక్ష్యం వహించరాదని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. 367 జి.ఓ క్రాప్ లోన్ కట్ఆఫ్ డేట్ లోపు ఉన్న ప్రతి రైతులకు రుణ మాఫీ కచ్చితంగా అమలు చేయాలని కోరారు. రైతులలో ప్రధానంగా కొందరు ఈ-కెవైసి కానీ వారు ఉన్నారని, వారికి కూడా ఇబ్బంది కలగకుండా చేయించాలని కోరారు.మహిళా శక్తి క్యాంటీన్లు కూడా మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 300 మంది లబ్ధిదారులు రుణాలు రిజెక్ట్ కావడం జరిగిందని తెలిపారు. ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆదేశించారు. అలాగే రైతు మిత్ర, కౌలు రైతు అర్హులు కాదాని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమములో జడ్పీ డిప్యూటీ సీఈఓ రఘువరన్, ఎల్.డి.యం. రాం కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వాణి, డి ఆర్ డి వో సంపత్ రావు, బ్యాంక్ అధికారులు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శాకంబరీ ఉత్సవాలు

## - గుండుదోసకాయల మాలల అలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు.

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడ శాకాంబరీ ఉత్సవాలలోభాగంగా గురువారం అమ్మవారిని గుండుదోసకాయల మాలలతో అలంకరించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.

# వ్రాత పరీక్ష లేకుండా 2 వ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

## - వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి సెకండ్ ఏఎన్ఎంల సంఘం జిల్లా అధ్యక్షురాలు మధురిమ విజ్ఞప్తి

**సూర్య జగిత్యాల**

తెలంగాణ వైద్య ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ ఎన్ హెచ్ ఎం లో గత 17ఏళ్లుగా పనిచేస్తున్న 5600 మంది సెకండ్ ఏ ఎన్ ఎం లను గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఇకనైనా మాకు న్యాయం చేసి మా ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను సెకండ్ ఏ ఎన్ ఎం ల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు గాండ్ల మధురిమ కోరారు.మొదటి ఏ ఎన్ ఎం లతో సమానంగా సుమారు 17 ఏళ్లుగా రెండవ ఏఎన్ ఎం లు పనిచేస్తున్న మమ్మల్ని బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యులర్ చేయకుండా తీరని అన్యాయం చేసి దని ఇప్పటికైనా కాంగ్రెసు ప్రభుత్వం మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని మధురిమ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం హైదరాబాద్ లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహను మధురిమ ఏఎన్ఎం లతో కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమస్యలు పరిష్కటించాలని కోరుతూ సైతం లేఖ



రాశారు.ప్రజల ఆరోగ్యంతో పాటు అన్నిరకాల వ్యాధుల నిర్మూలనకు కృషి చేస్తున్న రెండవ ఏఎన్ఎం , యూపిహెచ్సి , కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ లో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 5600 వేల మంది ఏఎన్ఎం ల సమస్యలను పరిష్కారించాలన్నారు.క్షేత్ర స్థాయిలో ప్రజారోగ్యాన్ని కాపాడుతున్న తమను పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించారని మధురిమ తెలిపారు.ఈసందర్భంగా మధురిమ మాట్లాడుతూ గత ఏడాది జులై నెలలో విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి ఉద్యోగాలను పెంచి సీనియారిటీ ప్రకారం విడతల వారిగా రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఏలాంటి రాత పరీక్షలు లేకుండా ప్రభుత్వం మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, కుటుంబాలను వదిలి సేవలందిస్తే ఇతర డిపార్ట్మెంట్ లో పనిచేసిన వారిని రెగ్యులరైజ్ చేసి మమ్మల్ని గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఆరోగ్య శాఖలో కీలకంగా పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేసి రాష్ట్రంలోని సుమారు 6 వేల మందికి న్యాయం చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ భద్రతను కల్పిస్తూ రాబోయే రోజుల్లో ప్రభుత్వం నియామకం చేసే2 లక్షల ఉద్యోగాల్లో రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేసి మాకు కుటుంబాలకు న్యాయం చేయాలని కోరినట్లు మధురిమ వివరించారు.సమస్యలపై సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రితో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారని మధురిమ వివరించారు. మంత్రిని కలిసిన వారిలో పార్వతి, జ్యోతి, శైలజరానీ,అరుణ, ప్రియాంక, సుజాత, పద్మ, తన్వీర్, సత్యవతి, శ్యామల, సుజాత, ప్రవీణ్ తదితరులున్నారు.

## చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

**సూర్య జగిత్యాల**



మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ మండలం లోని రెచపెల్లి సెక్టార్ పరిధిలో గురువారం రేచపల్లి అంగన్వాడి కేంద్రంలో 2.5 సం" లు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు , తల్లులతో కలిసి అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సూపర్ వైజర్ శైలజ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో కొత్త ఫ్రీ స్కూల్ సిలబస్ ఆధారంగా అంగన్వాడి కేంద్రాన్ని కార్నర్ తో సహా తయారుచేసి పిల్లలకు తల్లులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు . రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరారు.చిన్నపిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అమ్మను మర్పించే విధంగా వండి పెడతానమని అన్నారు. ఆటపాటలతో చిన్నారులకు ప్రి స్కూల్ విద్యను అందిస్తామని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి నెల పిల్లల ఎత్తు బరువులను తూకం వేసి వారికి ఎలాంటి పోషక ఆహారాలను అందించాలని తల్లితండ్రులకు అవగాహన కల్పించడం జరుగుతుందని శైలజ తెలిపారు.ప్రతి ఒక్కరు చిట్టి చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు తప్పకుండా పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత , ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, భోడ రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు శాంత ఏఎన్ఎం మమత, అంగన్వాడి టీచర్లు గంగ జమున ,శారద, దేజిపాల, స్వప్న , జమున, సుజాత, అంగన్వాడి ఆయాలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రుణమాఫీ సంబరాలు

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రము లోని రైతు వేదిక లో గురువారం రుణమాఫీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని 1970 మంది రైతులకు ఓక లక్ష రుణమాఫీ జరగడం తో మండలం లోని అన్ని గ్రామాల రైతులు గురువారం వ్యవసాయ శాఖ అదికారులు నిర్వహించిన సంబరాల్లో పాల్గొన్నారు. మండల రైతుల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీర్ పూర్ మండల సింగిల్ విండో అధ్యక్షులు రాంచందర్ రావ్ ,కొల్వాయి సింగిల్ విండో అధ్యక్షుడు నవీన్ రావ్ , మాజి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బల్మూరి లక్ష్మన్ రావ్, మాజి సర్పంచ్ గుడిసె శ్రీమతి జితేందర్ యాదవ్, మాజి యం.పి టి.సీలు అడెపు మల్లేశ్వరి తిరుపతి , రంగు లక్ష్మన్ మండల రైతు లు అదికారులు కెడి సిసి మేనేజర్ హరి ప్రసాద్,సి ఈ తిరుపతి , రాజు వ్యవసాయ అధికారులు ఎ.వో అనూషా ,ఎఇ వో సందీప్ ,శిరీష , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**సూర్య, రాయికల్**

మూడు నెలలు గడిచిన అక్రమ నిర్మాణంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పట్టణంలోని హిందూ ధార్మిక సంఘాల సభ్యులు రాయికల్ తహసీల్దార్ కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని పోచమ్మ గుడి ముందు గతంలో అక్రమ నిర్మాణం చేపట్టిన వ్యక్తిపై తగు చర్యలు తీసుకొని,అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని మునిసిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినప్పటికీ,నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని సదరు వ్యక్తి ఆ అక్రమ నిర్మాణాన్ని అర్ధరాత్రి భయభ్రాంతులకు గురి చేస్తూ నిర్మాణాన్ని పూర్తి చేశారని అన్నారు.గత కొన్ని సంవత్సరాల నుండి సంబంధిత నిర్మాణం ముందు హిందువుల ఆరాధ్య దైవం శివునికి అర్చించే బిల్వపత్ర వృక్షాన్ని కూడా సంబంధిత వ్యక్తి 90శాతానికి పైగా నరికి వేయడం పై తమ మనోభావాలు దెబ్బతిన్నాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు.కోర్టు ఉత్తర్వులు,మున్సిపల్ నిబంధనలు బేఖాతరు చేసిన వ్యక్తిపై తగు చర్యలు తీసుకొనివెంటనే అక్రమ నిర్మాణాన్ని చట్ట ప్రకారం తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక సంఘాల సభ్యులు, కుల సంఘాల సభ్యులు,విశ్వహిందూ పరిషత్ జిల్లా గోరక్షక ప్రముఖ్ కాయితి గంగాధర్,ధర్మ జాగరణ సమితి మండల ప్రముఖ్ తిరు కోవెల సురేందర్,హిందూ వాహిని పట్టణ ప్రముఖ్ కొత్తపెల్లి సంజీవ్,నాయకులు సామల సతీష్,కోల శంకర్,శ్రీ గద్దె సుమన్,పిన్నంశెట్టి వినోద్,భరత్, సుతారి రాజేశం,సుతారి కిషన్,మదిరే నవీన్ ధార్మిక,కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.కాగా ఆరోపణలు ఎదుర్కొంటున్న బాధిత వ్యక్తి రషీద్ మాట్లాడుతూ ఇట్టి స్థిరాస్తి 2016 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ కాబడిన విక్రయ దస్తావేజు ద్వారా,అప్పటి గ్రామపంచాయతీ ద్వారా పొందిన అనుమతి పత్రాలతో సహా 2023 సం. లో రిజిస్ట్రేషన్ దస్తావేజు ద్వారా తాను కొనుగోలు చేశానని, తనపై అనవసర ఆరోపణలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

## మండలంలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**సూర్య కథలాపూర్**



మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు నాగరాజు ఆద్వర్యంలో పాటసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందంటే దాన్ని చేసి చూపిస్తుందని దానిలో భాగమే ఈ రుణమాఫి అని అన్నారు, మండలంలోని 1984 మంది రైతులకు లక్ష రుణమాఫి చేసిందని అన్నారు. అంతకుముందు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించి సీట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తొట్ల అంజయ్య, అజీమ్, చెదలు సత్యనారాయణ,కల్లెడ గంగాధర్, గొపిడి ధనంజయ రెడ్డి, పిడుగు తిరుపతి రెడ్డి, అల్లూరి దేవారెడ్డి, పులి హరి ప్రసాద్, వెలిచాల సత్య నారాయణ, ఉరుమాళ్ల చారి, జవ్వాజి చౌదరి,ఆకుల సంతోష్, న్యావనంది శేఖర్, లోక నర్శరెడ్డి, ఆమెటీ ప్రేమ్, రెండ్ల లచ్చన్న, పంబాల శంకర్, దమ్మ తిరుపతి రెడ్డి , బాలే నీల కంఠం తదితరులు ఉన్నారు.

## రుణమాఫీతో సంబరాలు జరుపుకున్నా రైతులు

**సూర్య కోరుట్ల రూరల్**



రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు విడుదల చేయడంతో రైతులు సంబరాలు జరుపుకున్నారు. మండలంలోని అయిలాపూర్ రైతువేదిక భవనంలో దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రుణమాఫీ లాంచనంగా గురువారం ప్రారంబించి లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు . ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి నాగమణి మాట్లాడుతూ భూమి కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల వరకు పంట రుణమాఫీ వర్తిస్తుందని ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు.12.12.2018 తేదీ తర్వాత మంజూరైన మరియు 9 .12. 2023 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని అన్నారు . రెండు లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్నా రైతులు రుణాన్ని మొదట బ్యాంక్ కు చెల్లించాలని ఆ తర్వాత అర్హత గల రెండు లక్షల మొత్తాన్ని రైతు కుటుంబీకుల రుణ ఖాతాలకు బదిలీ చేస్తారని తెలిపారు. కోరుట్ల మండలంలోని మొదటి విడత రుణమాఫీ రైతుల లబ్ధిదారుల సంఖ్య గ్రామాల వారిగా,అయిలపూర్ 333, ధర్మారం 60,కల్లూరు 98, యూసుఫ్ నగర్ 136, కోరుట్ల 149, సంగెం 130, నాగులాపేట 81, ఎకీన్పూర్109,మోహనరావుపేట 173, చిన్న మెట్పల్లే 94, గుమ్లాపూర్ 45,వెంకటపూర్ 58, పైడిమడుగు 97, జోగినిపల్లె 55,,మాదాపూర్ 108లతో మొత్తం 1728 రైతులు లబ్ధి పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామ కృష్ణ, ఎం ఆర్ ఓ కిషన్, మండల వ్యవసాయ అధికారి నాగమణి, ప్రజాప్రతినిధులు కృష్ణ రావు, రైతులు, వ్యవసాయ విస్తారణ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన గుడెటి కాపు సంఘ నాయకులు

**సూర్య ,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన గుడేటిరెడ్డి సంఘ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది.తదనంతరం సంఘ భవనానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరగా,ఎమ్మెల్యే దీనికి సానుకూలంగా స్పందించారు.అలాగే అల్లూరి సీతారామరాజు బొమ్మ నుండి రాయికల్ మార్కెట్ యార్డ్ వరకు విద్యుత్ దీపాలు లేక రైతులు అవస్థలు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సాధ్యమైనంత త్వరగా ఈ సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో గురైటిరెడ్డి సంఘం అధ్యక్షుడు కాకరి రాజేందర్ రెడ్డి,కోశాధికారి వెలమ నరేందర్ రెడ్డి,ఏనుగు మల్లారెడ్డి,బద్దం సంజీవరెడ్డి, సింగిరెడ్డి రాజేందర్, నూతల దేవేందర్, ఎలేటి తిరుపతిరెడ్డి, ఎడమల రాజు రెడ్డి,సురగంట రాజారెడ్డి, బద్దం రవీందర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండల కేంద్రంలో రైతు వేదిక లో రైతు రుణమాఫీ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోగురువారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,లకు పాలాభిషేకం చేశారు. నాయకులు కార్యకర్తలు రెండు లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్, దేవాలయ చైర్మన్ మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మొలుగూరి సదానందం ఎస్సీ సెల్, మైనార్టీ సెల్, మాజీ సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు చెదలుకు ఘన సన్మానం

**సూర్య కథలాపూర్**



జగిత్యాల జిల్లా మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణకు మండల మున్నూరు కాపు సంఘ నాయకులు మండల కేంద్రంలో గురువారం ఘనంగా సన్మానించారు. నాలుగు రోజుల క్రితం జిల్లా కేంద్రంలో జరిగిన మున్నూరు కాపు సంఘం ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. మున్నూరు కాపు మండల సంఘ నాయకులు ఆయనను సాధారణంగా ఆహ్వానించి శాలువతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా వెలిచాల సత్య నారాయణ, జవ్వాజి గణేష్, గాండ్ల స్వామి,బలగం మనోహర్, న్యావనంది శేఖర్, తోట మహేష్, ఆకుల నర్సయ్య, రాజరెడ్డ్, రేండ్ల లచ్చన్న తదితరులు ఉన్నారు.

# హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

## -సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి

**సూర్య తిమ్మాపూర్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది అందులో రైతులకు ఒకే దఫా రుణమాఫీ అని చెప్పి మాట తప్పిందని వెంకటస్వామి ఆరోపించడం జరిగింది. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మర్రి వెంకట స్వామి ముఖ్యఅతిథిగా హాజరై గ్రామంలో ర్యాలీగా వెళ్లి పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్న ప్రజల సమస్యలు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు ఆరు గ్యారెంటీల్లో ఎన్నిటిని అమలు చేశారు చెప్పాలన్నారు. నిరుద్యోగ భృతి పెన్షన్ పేదలకు ఇల్లు ఇళ్ల




స్థలాలు ఏమైందని ప్రశ్నించారు 2 లక్షల రుణమాఫీ పై కొర్రీలు సరికాదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు సిపిఐ పోరాటం ఆగదని హెచ్చరించారు. అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ పనిచేస్తుందని తెలియజేయడం జరిగింది. అలాగే పర్లపల్లి గ్రామంలో ఉన్నటువంటి హరిత బయో ప్రోడక్ట్ ఫ్యాక్టరీ నుండి ఉదయం పూట విపరీతమైన దుర్గంధం వాసన నాలుగు గ్రామాలకు విస్తరిస్తుంది వాసన భరించలేక పోతున్నారు గ్రామస్తులు అలాగే డస్ట్ పర్లపల్లి గ్రామంలో ప్రతి ఇంటి పైన తెల్లారేసరికి కుప్పలు తెప్పలుగా పడుతుంది. దారిలో పోయే వాహనదారులకు కండ్ల లోబడుతుంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు దీనిపైన కమ్యూనిస్టు పార్టీ పోరాడటానికి సిద్ధంగా ఉంది ఫ్యాక్టరీని మూయించేంతవరకు ప్రజల పక్షాన పోరాడుతుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి ,తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి,మండల సహాయ కార్యదర్శి పిట్టల శ్రీనివాస్,సహాయ కార్యదర్శి సూర%శీ% మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు బొయిని అశోక్ రెడ్డి, గంగిపల్లి శంకర్, రాజ్ కుమార్, రమేష్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కరీంనగర్ పట్టభద్రుల బరిలో ట్రస్మ రాష్ట్ర నాయకులు యాదగిరి శేఖర్ రావు

## -మద్దతుగా ప్రవేట్ విద్యాసంస్థలు

**సూర్య హుజురాబాద్**

త్వరలో జరగబోయే మెదక్ ,కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎన్నికల్లో తెలంగాణ రికగ్నైజడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు బరిలో ఉండే అవకాశాలు ఉన్నాయి. యాదగిరి శేఖర్ రావు వాల్మీకి పాఠశాల కరీంనగర్ లో స్థాపించి తన జీవితాన్ని ప్రారంభించారు. ప్రైవేటు విద్యాసంస్థల సమస్యల పరిష్కారం కోసం శేఖర్ రావు కృషి చేసేవాడు. ఆయన కృషిని గుర్తించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వారు జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తర్వాత కాలంలో ప్రభుత్వంతో వచ్చే అనేక సమస్యలను పరిష్కరిస్తూ అన్ని జిల్లాల ట్రస్మా నాయకులను సమీకరించి సదస్సులు నిర్వహించారు. ఆయన కృషిని గుర్తించి న ప్రవేట్ విద్యాసంస్థలు ఆయనను రెండుసార్లు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సమయంలో టిఆర్ఎస్ పార్టీ అధినాయకులకు ఆయన తలలో నాలుకగా మెదిలాడు. ప్రవేట్ విద్యాసంస్థల మీడియం మార్పుపై, ఫైర్ ఎన్ఓసి పై, ప్రైవేటు పాఠశాలల



రికగ్నేషన్ విషయంలో, పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమం గురించి విశేషంగా కృషి చేశారు. కరోనా సమయంలో పాఠశాలలు అన్నీ నిరవధికంగా మూతపడడంతో అందులో పనిచేసే ప్రైవేటు ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి నెలకు రెండు వేల రూపాయ లు, 25 కిలోల బియ్యాన్ని రాష్ట్రవ్యాప్తంగా అందించేందుకు తీవ్రంగా కృషి చేశారు. మండల జిల్లా స్థాయిల నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎలాంటి సమస్య ఉన్న యాదగిరి శేఖర్ రావు విద్యాసంస్థల యజమానులకు అందుబాటులో ఉండి వారి పనులు చేయించడంలో సఫలీకృతమయ్యారు. ఈ కారణంగా జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా యాదగిరి శేఖర్ రావుకు ప్రైవేటు స్కూల్స్ యజమానులతో పాటు టీచర్లలో కూడా ప్రత్యేక గుర్తింపు ఉంది. 2019లో జరిగిన కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేయడానికి సంకల్పించిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు నాలుగు జిల్లాలు తిరిగి ప్రైవేట్ విద్యాసంస్థల మద్దతు కూడగట్టుకొని పోటీకి సిద్ధమైన తరుణంలో ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయుల మద్దతు కోసం బి ఆర్ ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ల సూచనల మేరకు ఉద్యోగ సంఘ నాయకుడు కరీంనగర్ డిటిసి మామిళ్ల చంద్రశేఖర్ గౌడ్ కు మద్దతుగా తాను పోటీ నుండి విరమించు కున్నారు కాగా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన మాజీమంత్రి తాటిపల్లి జీవన్ రెడ్డి విజయం సాధించారు. ఆయన పదవీకాలం మార్చ్ 29, 2025లో ముగుస్తుండడంతో వచ్చే ఏడాది జరిగే మెదక్ కరీంనగర్ నిజామాబాదు అదిలాబాదు పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా పోటీ చేయడానికి యాదగిరి శేఖర్ రావు పావులు కదుపుతున్నారు. ఈ నేపథ్యంలో నాలుగు జిల్లాలలోని ట్రస్మా సభ్యులంతా ఆయనకు మద్దతుగా తీర్మానాలు చేస్తూ ప్రైవేటు ఉపాధ్యాయుల మద్దతు కోసం ప్రయత్నిస్తున్నారు

# విద్యార్థులు చెడు అలవాట్లు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## -ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్

**సూర్య చొప్పదండి**



విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటే మంచి భవిష్యత్తు సిద్ధిస్తుందని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సీఐ ఏ.అశోక్ కుమార్ అన్నారు. చొప్పదండి పట్టణంలోని హరి కిషన్ ఇప్పనపల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గంజాయి వద్దు ఆరోగ్యం ముద్దు అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలో చెడు అలవాట్లు వల్ల నేరాలుకు పాల్పడి జైలు పాలు అవుతున్నారని అన్నారు. గంజాయి మత్తు పదార్థాలను తీసుకోవడం వలన వారి ఆరోగ్యం నశించిపోతుందని అన్నారు. దాని వలన అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయని తెలిపారు. మత్తు పదార్థాలను సేవించి పట్టుబడిన వారికి ఆరు నెలల నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధిస్తారని విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి సన్మార్గంలో ప్రయాణించి తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు కీర్తిని గడించి పెట్టాలని సూచించారు. యువత ఏదో ఒక పనిలో నిమగ్నమై ఆర్థిక స్వావలంబనలో విజయాన్ని సాధించుకోవాలని సూచించారు. విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళికను ఏర్పాటు చేసుకొని విద్యారంగంలో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మత్తు పానీయాలను సేవించమని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై లక్ష్మణ్ హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, కానిస్టేబుళ్లు అశోక్,అనిల్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21న సాయిబాబా దేవాలయంలో లక్ష పుష్పార్చన

**సూర్య హుజురాబాద్**

ఈనెల 21వ తేదీ ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని శిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పూర్ణిమ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయంలో లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ చైర్మన్ వెంపటి సదానందం తెలిపారు. గురు పూర్ణిమ ను పురస్కరించుకొని దేవాలయంలో ఉదయం విఘ్నేశ్వర పూజ, రిత్విక కారణము, అఖండ దీపారాధన, అనంతరం కలశాభిషేకం, లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సాయంత్రం దేవాలయం నుండి పురవీధుల గుండా సాయిబాబా రథయాత్ర ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పిల్లలను అంగన్వాడి బడికి పంపాలి

**సూర్య కోరుట్ల రూరల్**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు కోరుట్ల మండలం అయిలాపూర్ అనుబంధ గ్రామం కిషన్ రావు పల్లెలో అంగన్వాడీ టీచర్ ఇంటింటికి తిరుగుతూ మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి బడికి పంపాలని కోరుతూ పిల్లకు అంగన్వాడీ సెంటర్ లో కల్పిస్తున్నా సౌకర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ న భాగ్యలక్ష్మి ఆయా మున్నభి, పిల్లలు తల్లులు పాల్గొన్నారు...



# అల్ఫోర్స్‌లో విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన

**సూర్య హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని అల్ఫోర్స్ జీనియస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ఎన్నికలపై అవగాహన కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను నమూనా ఎన్నికల ప్రక్రియలు భాగంగా పోటీ చేసే పిల్లలకు గుర్తులు కేటాయించి వారిచే ప్రచారం చేయించారు. అనంతరం నిజం ఎన్నికల మాదిరిగానే పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల ప్రగతికి ఎన్నికలే కీలకమని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు విద్యార్థుల కృషి ఎంతగానో అవసరం అన్నారు. విద్యార్థుల్లో భారతీయ ఎన్నికల విధానం గురించి అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, ఓటు హక్కు ప్రాధాన్యం గురించి పిల్లలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# భీమునిదుబ్బలో వన మహోత్సవం

**సూర్య కోరుట్ల టౌన్**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావుగార్ల ఆధ్వర్యంలో పట్టణంలోని భీముని దుబ్బలో "వన మహోత్సవ" కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ కమీషనర్ తిరుపతి, కౌన్సిలర్ ఆడెపు కమలమధు, తిరుమల గంగాధర్, మోర్తడ్ లక్ష్మన్,వెంకటి,డాక్టర్ స్వామి,వార్డ్ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెట్లు మానవాళికి ప్రాణవాయువు

## -ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**సూర్య మెట్‌పల్లి**



చెట్లు మానవాళికి ప్రాణవాయువు వంటివి అని ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం పట్టణంలోని కుప్ సింగ్ కుంట పార్క్ లో మొక్కలు నాటి, పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో హరితహారం అనే మహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టి ప్రపంచంలోనే అత్యధికంగా తెలంగాణ రాష్ట్రంలో మొక్కలు నాటడం జరిగింది అన్నారు. కేసీఆర్ చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం పేరు మాత్రమే మార్చిందన్నారు. కార్యక్రమం ఏదైనా మొక్కలు నాటడం మంచిదే అన్నారు. భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. చెట్లను ఎవరు నరకవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, కమిషనర్ మోహన్, కౌన్సిలర్లు ద్యావనపెల్లి వరలక్ష్మి రాజారాం, వొజ్జేల బుచ్చిరెడ్డి, అంగడి పురుషోత్తం, గంగాధర్, మున్సిపల్ డీఈ నాగేశ్వర్ రావు, ఏఈ అరుణ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, టౌన్ ప్లానింగ్ అధికారి రాజేంద్ర ప్రసాద్, మెప్మా టిఎంసి సోమిడి శివ కుమార్, నాయకులు భీమనాతి సత్యనారాయణ, వెంకటేష్, మారు విష్ణు వర్ధన్, ముజీబ్, నిజాం, నరేష్, పున్నాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని సంతోష్ నగర్ కు చెందిన బుర్ర రాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సంతోష్ నగర్ యువజన సంఘం సభ్యులు రూ. 5600 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన బుర్ర రాజు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, వార్డులోని యువకులందరూ ఇచ్చిన విరాళాలు తో 5600 రాజు కుటుంబ సభ్యులకు అందించామని తెలిపారు. రాజు కుటుంబాన్ని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో చీకట్ల గంగరాజు ,పిట్టల రాజు, చీకట్ల కనకరాజు, ఉత్తర్ల శ్రీనివాస్ ,బీన వేణి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట మధుపై అర్ధరహిత విమర్శలు మానుకోవాలి

## -కాంగ్రెస్ నాయకులకు బీ. ఆర్. ఎస్ నాయకుల హితవు

సూర్య, సెంటినరీ కాలనీ



నిన్నటి దాకా.. అంటే శాసనసభ ఎన్నికలకు ముందు... ఆ తర్వాత కూడా బీ. ఆర్. ఎస్ పార్టీలో ఉండి పుట్ట మధు కమాన్ పూర్ మండలం తో పాటు మంథని నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి గురించి, బీ. ఆర్. ఎస్ ప్రభుత్వం చేసిన ప్రగతి గురించి పదే పదే చెప్పిన నాయకులే నేడు పుట్ట మధు ఏమి అభివృద్ధి చేశాడంటూ ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని కమాన్ పూర్ మండల బీ. ఆర్. ఎస్ నాయకులు ఏద్దేవా చేశారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కమాన్ పూర్ జడ్పిటిసి గా పుట్ట మధు గెలిచి పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ గా గెలిచి ఏమి అభివృద్ధి చేయలేదని పార్టీ మారిన నాయకులు విమర్శించడం సిగ్గు చేటన్నారు. నరం లేని నాలుక ఏదైనా మాట్లాడుతుందన్నట్టు పార్టీ మారిన నాయకులు ఆ పార్టీ మంత్రి మెప్పు కోసమే పుట్ట మధు పై అర్ధరహిత విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. నిన్నటిదాకా గొప్ప నాయకుడు అన్న వారు పట్టుమని పార్టీ మారి పది రోజులు గడువక ముందే మంచోడు చెడ్డోడు అయ్యిందా అని ప్రశ్నించారు. రోజు రోజుకు రాజకీయాల విలువలు నాయకుల వ్యవహార శైలితో మారుతుందన్నారు. మంథని మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ పై కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలు సరైనవి కాదని హెచ్చరించారు. పుట్ట శైలజ మంథని నుండి ఎంపిటిసి గా, సర్పంచ్ గా పుట్ట మధు ఎమ్మెల్యే కాక ముందే గెలిచిన విషయాన్ని విస్మరించవద్దని హితవు పలికారు. కరోనా కాలంలో పుట్ట శైలజ ప్రజల ఇబ్బందుల పరిష్కారం కోసం చేసిన కృషి ఏమిటో ప్రజలకీ తెలుసునన్నారు. నిత్యం పుట్ట శైలజా, పుట్ట మధు ఇద్దరు దంపతులు మంథని నియోజకవర్గం ప్రజల కష్ట సుఖాల్లో తోడుంటూ వస్తున్నారన్నారు. రాజకీయాల్లో గెలువు ఓటములు సహజమని మంచి మంచి మహానేతలే ఓడినా సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఓడినా.. గెలిచినా నిత్యం మంథని నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నది మాత్రం పుట్ట మధు శైలజా దంపతులేనన్నారు. మంథని నియోజకవర్గంలో ఒక్క ఓటు తో ఇద్దరికీ మంత్రి పదవులు వచ్చాయని.. ఒక్కటి అధికారికంగా ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు అయితే మరొక్కటి అనాధికారికంగా మంత్రి సోదరుడు శ్రీను బాబుకు అని ఆరోపించారు. ఎలాంటి ప్రజా ప్రతినిధి కాకున్నా పోలీస్ బందోబస్తు తో.. మంథని నియోజకవర్గంలో మరో మంత్రి గా వ్యవహరిస్తూ పర్యటించడమే ఇందుకు నిలువెత్తు నిదర్శనమని వెల్లడించారు. ఇది మంథనిలో జరుగుతున్న అధికార దుర్వినియోగం కాదా.. దీనికి మంత్రి.. ప్రభుత్వం ఏమి సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. మంథని నియోజకవర్గంలో ప్రజలు వేసిన ఒక్క ఓటుతో ఇద్దరు మంత్రులు రాజ్యాంకుతున్న పరిస్థితి నెలకున్నాదంటే రాజ్యాంగం అమలు తీరు ఎలా ఉందో.. ఎవరికైనా ఇట్టే తెలుస్తుందన్నారు. బీసీల ప్రతినిధిగా పుట్ట మధు బీసీలకు రాజ్యాధికారంలో హక్కుల కోసం పోరాటం చెందుతున్నాడని, ఎంతోమంది సమాజ హితం కోసం పోరాడిన బీసీ నేతల విగ్రహాలను నెలకొల్పి వారి చరిత్రను భావితరాలకు తెలిసేలా చేసాడన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మంథని నియోజకవర్గం నుండి రాష్ట్ర స్థాయి పదవుల్లో బీసీలకు, మైనార్టీలకు ఎలాంటి ప్రాతినిధ్యం కల్పించలేక పోయిందని ఆరోపించారు. మంథని నియోజకవర్గంలో ఒకే ఒక్క అగ్ర వర్ణ నాయకుడికే రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవి ఇచ్చి బీసీ లపై సవితి తల్లి ప్రేమను ఒలకాబోస్తుందని ఆరోపించారు. బీసీలా పట్ల ప్రేమ ఉంటే మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లి జిల్లా కు చెందిన వివిధ మండలాల్లో కాంగ్రెస్ పార్టీకి శక్తి వంచన లేకుండా పని చేసిన వారిని ఎందుకు మంత్రి విస్మరిస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా.. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, మంథని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజలపై అర్ధ రహిత విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బీ. ఆర్. ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, సిద్దిపల్లె మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, బీ. ఆర్ ఎస్ నాయకులు నీలం శ్రీనివాస్, ఎలాబోయిన రామ్మూర్తి, చొప్పరి శ్రీనివాస్, సాన సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు పోలీసులపై నమ్మకం కలగాలి

## - రామగుండం సిపి.

సూర్య కాల్వ శ్రీరాంపూర్



బాధితులకు పోలీస్ అండగా ఉంటూ, సత్వర న్యాయం చేస్తామనే నమ్మకం, భరోసా కలిగించే విధంగా విధుల నిర్వహణ ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ సూచించారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారుల, సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ముఖ్య మైన ప్రదేశాలు, ఈ ప్రాంతం లోని మావోయిస్టుల, వారి కుటుంబ వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. బాధితులకు పోలీస్ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకం భరోసా కలిగించే విధంగా ప్రవర్తించాలన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. లా అండ్ ఆర్డర్ సమస్యల పై, పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతికన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విసబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని ఆదేశాలన్నారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డీసీపీ చేతన, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి , కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ ఓంకార్ యాదవ్ లు ఉన్నారు.

# కొడుకు మృతదేహం వద్ద వృద్ధ తల్లి రోదన

సూర్య, సెంటినరీ కాలనీ



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రమాద సంఘటనలో మృతి చెందిన ఉప్పుల వెంకటేశ్వర్లు మృతదేహం వద్ద గురువారం అనారోగ్యంతో ఉన్న తల్లి అనసూర్యమ్మ బోధించడం పలువురిని కంటతడి పెట్టించింది. వృద్ధాప్యం మీద పడడంతో అస్వస్థతకు గురైన ఆమెను ఆసుపత్రి నుంచి నేరుగా సెంటినరీ కాలనీలోని కుమారుని క్వార్టర్ వద్దకు తీసుకొని వచ్చారు. చేతికి సెలూన్ బాటిల్ పైప్, మూత్రాశయానికి సంబంధించిన కవర్ తో ఆమె రావడం జరిగింది. ఈ సంఘటన పలువురిని కలిచివేసింది. సెంటినరీ కాలనీ వైకుంఠధామం లో వెంకటేశ్వర్లు అంత్యక్రియలు జరిగాయి ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి,పింగిలి సంపత్ రెడ్డి, నాగేల్లి సాంబయ్య,పెర్కారి నాగేశ్వరరావు, గౌతం శంకరయ్య, బీఆర్ఎస్ నాయకులు పూదరి సత్యం,కాపారబోయిన భాస్కర్, దేవా శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి,శ్రీకాంత్ రావు, తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, బత్తుల రమేష్,ఎండీ రహిముద్దీన్,బెల్లాల శ్రీనివాస్,సీహెచ్. యాకుబ్, పాల్గొన్నారు.

# నేత్రదానం సర్టిఫికెట్ అందచేత

సూర్య, సెంటినరీ కాలనీ



కమాన్పుర్ మండలం రొంపి కుంట గ్రామంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర దాత కుమార్ సంస్కరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి ఆత్మకు శాంతి చేకూరేలా చూడగలరని ప్రార్థన చేశారు. కుమార్ నేత్ర దానం తో ఇద్దరి అందులకు చూపు లభించిందని అన్నారు. అనంతరం వారి తల్లిదండ్రులకు చిరు సన్మానం చేసి నేత్రదాన సర్టిఫికెట్ ని అందచేయడం జరిగింది. మృతుడి భార్య రేణుక, అక్క స్వప్న, బావ సదయ్య, మేనమామలు,కుటుంబ సభ్యులకు పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమం లో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, లయన్స్ క్లబ్ కమాన్పుర్ అధ్యక్షుడు సాన రామకృష్ణ రెడ్డి, కార్యదర్శి నల్లవెల్లి శంకర్,అనవేణ లక్ష్మీ రాజం,నూతి సురేష్, కెలం శ్యామ్, పులిపాక బాణయ్య, కొయ్యాడ రవి,కొండి అనిల్, కుమార్,రవి, నాగరాజు, ప్రణయ్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

## -ఆయిల్ ఫామ్ నిర్మించే స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులు

సూర్య కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపుర్, ఓదెల మండలాల్లో నేడు శుక్రవారం మంత్రుల పర్యటనలను విజయవంతం చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కోరారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాతుపల్లి గ్రామంలో తిరుమల ఆయిల్ ఫామ్ శంకుస్థాపనకు మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష ,రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు ఆయిల్ ఫామ్ నిర్మించే ఫ్యాక్టరీ ప్రదేశాన్ని వారు సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో శుక్రవారం ఐదుగురు మంత్రులు పర్యటిస్తున్నారని ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవం, రహదారి శంకుస్థాపన, కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి లో తిరుమల ఆయిల్ ఫామ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్మించబోయే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం కాల్వ శ్రీరాంపూర్ లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో రైతులతో మంత్రులు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు, రైతులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు గాజునవేన సదయ్య, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, నాయకులు మినుపాల ప్రకాష్ ,అంతటి అన్నయ్య గౌడ్, చేతి ధర్మయ్య, ఎండి మునీర్ , పొన్నమనేని దేవేందర్ రావు, బంగారు రమేష్, అల్లం దేవేందర్ ,రావి సదానందం, పొట్యాల మొండయ్య, ఓరుగంటి కొమురయ్య గౌడ్,సబ్బని రాజమల్లు, మేడి అశోక్ గౌడ్, పోలు దాసరి స్వామి, రానవెన రవి, కొండిల్ల ప్రశాంత్,తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లో వైద్య శిబిరాలు

సూర్య పెద్దపల్లి ప్రతినిధి/ఎలిగేడు



వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో మండలంలోని గ్రామాల్లో డాక్టర్ నిస్సి క్రిస్టినా ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిస్సి క్రిస్టినా మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందుతాయని వాటి వల్ల డెంగ్యూ,చికెన్ గున్యా, మలేరియా,టైపాయిడ్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. రాములపల్లి, బృహామీయపేట్,నర్సాపూర్ గ్రామంలో సూపర్వైజర్ లక్ష్మణ్, నాగమణి,ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో జ్వరంతో బాధపడుతున్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన డాక్టర్ నిస్సి క్రిస్టినా కు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇచ్చిన మాటకు కట్టు పడ్డాం

## -2 లక్షల రూపాయలు రుణమాఫీ చేశాం.

## -గుండారం రైతు వేదిక వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు.

సూర్య, సెంటినరీ కాలనీ



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ చేయడం జరుగుతుందని కమాన్ పూర్ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు మాజీ ఎంపీపీ కోలేటి మారుతి అన్నారు. గురువారం గుండారం రైతు వేదిక వద్ద కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ పథకాలు హామీ ఇవ్వడం జరిగిందని ఇందులో భాగంగా రైతు రుణమాఫీ ఒకే దఫా పూర్తి స్థాయిలో రెండు లక్షల వరకు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ప్రతి రైతులు ఉద్ధరించడమే కాంగ్రెస్ దేయమని అన్నారు. మాజీ సర్పంచులు ఆకుల ఓదెలు సాగి శ్రీధర్ రావు షీలారపు మల్లయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు కొంతం శ్రీనివాస్ పిడుగు శంకర్ బూస తిరుపతి పిట్టల శంకర్ బుర్ర సత్యం గౌడ్ అనవేన వేణు బొంగోని సదయ్య రేగుల మొగిలి కొంతం నిరంజన్ బిల్ల కృష్ణ మారవేణ ముత్యాలు అరిసె ఎల్లయ్య బొజ్జ సతీష్ గడ్డం మధు నయ్య కోల తిరుపతి దాసరపు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలో పరీక్షలకు సర్వం సిద్ధం



-రేపు(జూలై 20 వ తేదీ న) మొదలు కానున్న కంప్యూటర్ బేస్డ్ పరీక్షలు

-272 ఎక్స్టర్నల్ పోస్టులకు 18,665 మంది పోటీ

-తొలిసారిగా సింగరేణిలో కంప్యూటర్ బేస్డ్ పరీక్షలు

-హైదరాబాద్ లో 12 కేంద్రాల్లో పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

-పరీక్షకు ముందు, తర్వాత అభ్యర్థుల బయోమెట్రిక్ నమోదు

-పరీక్షకు అర గంట ముందే పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేయడం జరుగుతుంది

-మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి

-సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ నూనావత్ బలరాం ప్రకటన

**సూర్య, సెంటినరీ కాలనీ 07 :** సింగరేణి సంస్థ లో గత మార్చి నెల 1 వ తేదీన విడుదల చేసిన ఉద్యోగ ప్రకటన లో భాగంగా మొత్తం 10 కేటగిరీలలో 272 ఎక్స్టర్నల్ పోస్టుల భర్తీకి హైదరాబాద్ కేంద్రంగా ఈ నెల 20, 21వ తేదీల్లో పరీక్షలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు సంస్థ చైర్మన్ మరియు ఎండీ నూనావత్ బలరాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 18,665 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లను జారీ చేసినట్లు వెల్లడించారు. అత్యంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలన్న ఉద్దేశంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత పరీక్షలను(సీబీటీ) నిర్వహిస్తున్నట్లు వివరించారు. పోటీ పరీక్షల నిర్వహణలో విశేష అనుభవం ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఈ డి సి ఐ ఎల్ వారి ఆధ్వర్యంలో పరీక్షలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం హైదరాబాద్ జంట నగరాల్లో 12 పరీక్ష సెంటర్లలో ఈ పరీక్షలను నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే మోసగాళ్ల వలలో పడొద్దని, శ్రమను నమ్ముకొని పరీక్షలో విజయం సాధించాలని సూచించారు. ఎవరైనా మాయమాటలు చెప్పి మోసగించాలని చూస్తే వారి వివరాలను కంపెనీ విజిలెన్స్ విభాగం, పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యం అభ్యర్థులకు ప్రత్యేక సూచనలు జారీ చేసింది. అభ్యర్థులు ఒకరోజు ముందే తమ సెంటర్లు ఎక్కడ ఉన్నాయి అనేది తెలుసుకోవాలి. పరీక్షకు గంటన్నర ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పరీక్షా కేంద్రం గేట్లు మూసివేయబడతాయి. అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డు తో పాటు ఏదేని ప్రభుత్వ ఫోటో గుర్తింపు కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజు కలర్ ఫోటోలు తీసుకురావాలి. పరీక్షా కేంద్రంలో బయోమెట్రిక్ విధానంలో అభ్యర్థుల పరీక్షకు ముందు, తర్వాత వారి బయోమెట్రిక్ వివరాలు సేకరించడం జరుగుతుంది. అడ్మిట్ కార్డులో తెలిపిన సూచనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. అలాగే ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదు. అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డులు డౌన్లోడ్ చేసుకోవడంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తినట్లైతే హెల్ప్ డెస్క్ నెం. 08744-249992 ను సంప్రదించవచ్చుని తెలిపారు.

# సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం

**-జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ -సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం**



**సూర్య రాజన్న సిరిసిల్ల**

సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం అని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హూస్సెన్ అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన జాటోతు హూస్సెన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను జిల్లా కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్టీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను జిల్లా కలెక్టర్ వివరించారు.జిల్లాలోని ఎస్టి ప్రజలకు తమ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ఎక్సైజ్, డి.అర్.డి. ఓ .పంచాయతీ , శాఖల అధికారులు ,రుణాల పై లీడ్ బ్యాంకు మేనేజర్ వివరించారు.ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హూస్సెన్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కృషి చేసేందుకు ఎస్టి కమిషన్ పనిచేస్తుందని , గిరిజనులకు ఇబ్బందులు కలిగితే ఎంత వారినైనా శిక్షించే అధికారం కమిషన్ కు ఉందని అన్నారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు గ్రామ స్థాయిలో మండల స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఇక నుంచి కమిషన్ ప్రతి మూడు నెలలకు ఒకసారి క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తుందని, దేశవ్యాప్తంగా వ్యక్తిగతంగా పర్యటిస్తూ గిరిజనుల జీవితాలు పురోగతి కలిగించేందుకు కృషి చేస్తామని అన్నారు. గిరిజన సంక్షేమ వసతి గృహాల స్థితిగతులపై సమీక్షించిన కమిషన్ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుందని, అవసరమైన చిన్న చిన్న మరమ్మత్తులు కింది స్థాయిలో చేసుకోవాలని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ పై సమీక్షిస్తూ గిరిజనులు అధికంగా ఉన్న గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం అవసరమైన ట్రైనింగులు, గ్రామీణ యోజన పథకం కింద చేపట్టాలని సూచించారు. గిరిజనులకు హక్కుగా రావాల్సిన పోడు పట్టా భూములు అర్హత మేరకు పకడ్బందీగా సర్వే నిర్వహించి పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. అనంతరం జాటోతు హుస్సేన్ ను జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. అంతకుముందు ఆయన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జనార్దన్ ,సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్ ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతుల గురించి ఆలోచించేదే కాంగ్రెస్ ప్రభుత్వం

**- ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్**



**2 సూర్య జగిత్యాల**

రైతుల గురించి ఆలోచించేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర రైతాంగానికి 1 లక్ష రూపాయాల రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేస్తున్న సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం నుండి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీగా వెల్లి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీ , సిఎం రేవంత్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , మాజీమంత్రి ,ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ , మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి లు చిత్ర పటాలకు కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం. చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి లు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నెల ముందుగానేరైతులకు రుణమాఫీ అమలు చేస్తూ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి. ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకు0దన్నారు. ఈ పథకం ఫస్ట్ ఫేసులో లక్ష రూపాయల రుణాలను మాఫీ చేశారన్నారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రతి రైతుకు మేలు జరగాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. ఇది తెలంగాణ చరిత్రలో రైతు సంక్షేమ అధ్యయనంగా నిలిచి పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం, ముస్కు ఎల్లారెడ్డి,కళ్లెపెల్లి దుర్గయ్య, కొత్త మోహన్, బండ శంకర్, గాజుల రాజేందర్, రఘువీర్ గౌడ్, ఎన్న0 మదూకర్ రెడ్డి, రాజేష్, బొల్లి శేఖర్, పిప్పరి అనిత, గంగం రెడ్డి, కొప్పెర వెంకట్ రెడ్డి, నారాయణ రెడ్డి, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## జలకు అందుబాటులో మెరుగైన వైద్యం.

**-పల్లె దావకానాలతో సాధ్యమన్న ఎమ్మెల్యే సంజయ్**

**సూర్య,రాయికల్**

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం పల్లె దావకానాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ మండలం లోని మహిత పూర్ గ్రామంలో ఎన్ హెచ్ ఎం నిధులు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా పల్లె దావఖాన నిర్మాణానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కు మెడికల్ కాలేజి వల్ల అత్యాధునిక వైద్య చికిత్స అందుబాటులోకి వస్తుందని,రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని,ఆయా ప్రాంతాల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు. రాయికల్ రామాజీ పెట్,రాయికల్ మహిత పూర్ గ్రామాల రవాణా సమస్య తీర్చడానికి కోట్ల రూపాయలు తో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.ఇటిక్యాల గ్రామానికి సైతం పల్లె దవాఖానా కావాలని ప్రజలు కోరుతున్నారని, ఏర్పాటుకు కృషి చేస్తా అన్నారు.బోర్న పల్లి,దర్మాజీ పెట్ గ్రామంలో పల్లె దవాఖాన పనులు ఇంకా ప్రారంభం కాలేదని,అధికారులు చొరవ తీసుకొని త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు.రాష్ట్రంలో ఎక్కువ పల్లె దవాఖానా లు మంజూరు అయింది జగిత్యాల నియోజకవర్గం లో మాత్రమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వం లో జగిత్యాల ప్రాంతములో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.భారత దేశ చరిత్ర లో ఒకే సారి 2 లక్షల రుణ మాఫీ ప్రారంభం కానుందని,రైతులకు శుభా కాంక్షలు తెలిపారు.కొత్త పాత అనే తేడా లేకుండా అందరితో కలిసి పనిచేస్తానని, అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా అన్నారు.రాయికల్ అభివృద్ధికి నిరంతరం పని చేస్తా అన్నారు.అనంతరం గ్రామానికి చెందిన 5 గురు లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 1 లక్ష 50 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసి,వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి సమీయొద్దీన్, ఉపవైద్యాధికారి శ్రీనివాస్,ఎంపిడిఓ చిరంజీవి,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,నాయకులు గన్నె రాజిరెడ్డి,కోల శ్రీనివాస్,తిరుపతి గౌడ్,శ్రీనివాస్ గౌడ్,వికాస్,గంప ఆనందం,మహేంద్ర బాబు,రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పోస్ట్ లపై రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ నజర్.

**-సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి.**



**03 సూర్య రాజన్న సిరిసిల్ల.**

సోషల్ మీడియాలో వైరల్ కావడానికి నిషేధిత ఆయుధాలతో, వాహనాలపై ప్రమాదకర విన్యాసాలతో రీల్స్ ,వీడియోలు, ఫోటోలు చేస్తూ చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిరిసిల్ల డి.ఎస్.పి చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలో సోషల్ మీడియా పై 24/7 పోలీస్ నజర్ ఉంటుందని అన్నారు.కొంత మంది యువకులు వైరల్ కావడానికి వివిధ సందర్భాలలో సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలుగచేసేలా, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ, నిషేధిత ఆయుధాల చేత పట్టుకొని వీడియోలు,ఫోటోలు, రీల్స్ చేస్తూ సోషల్ మీడియాలో ( ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సప్, యూట్యూబ్) లలో పోస్ట్ చేయడం ద్వారా చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతున్నారని ఆయన వెల్లడించారు. సిరిసిల్ల పట్టణ పరిధిలో కొంత మంది యువకులు వైరల్ కావడానికి వాహనాలపై ప్రమాదకరమైన విన్యాసాలు చేస్తూ వీడియోలు, ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని,అలాంటి వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు.సోషల్ మీడియాలో ఇతరుల పట్ల అసభ్యకరమైన పోస్ట్ లు పెట్టినా,మతవిద్వేషాలు రెచ్చగొట్టే విధంగా కామెంట్లు చేసినా, పోస్టు పెట్టిన వారితోపాటు గ్రూప్ అడ్మిన్ లపై కూడా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.సిరిసిల్ల పట్టణ కేంద్రంలో తోటిచర్ల సాయి వర్ధన్ అనే యువకుడు సోషల్ మీడియాలో వైరల్ కావడానికి కొన్ని రోజుల క్రిందట తల్వార్ ,కత్తితో విన్యాసాలు చేస్తూ వీడియోలు తీసి ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాడని ఆయన అన్నారు. ఈ విషయం తమ దృష్టికి రాగా బుధవారం, సాయి వర్ధన్ పై కేసు నమోదు చేసి ద్విచక్ర వాహనం, ఒక కత్తి స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందని ఆయన వెల్లడించారు.

# అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందేలా కట్టుదిట్టమైన చర్యలు...

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ఫిర్యాదుల నమోదుకు 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ తో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు..**

**- రైతు రుణమాఫీపై బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం రైతు రుణ మాఫీపై బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి 2 రెండు లక్షల వరకు అసలు, వడ్డీ మాఫీ అవుతుందని అన్నారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని, ఈ అంశం పట్ల రైతులలో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు



నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. రైతు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం జమ చేసిన వెంటనే బ్యాంకులు లోన్ ఖాతా నుంచి సంబంధిత సొమ్మును రైతుల సేవింగ్స్ ఖాతాలోకి బదలాయింపు చేయాలని కలెక్టర్ సూచించారు.వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకులు, డీసీబీ పూల్ కు వచ్చే రుణ మాఫీ సొమ్ము సంబంధిత రైతులకు చేరేలా వ్యవసాయ విస్తరణ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.

**రుణమాఫీ ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెంబర్**

రుణమాఫీ పథకంపై రైతులు ఫిర్యాదులను నమోదు చేస్తే 30 రోజులలో పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ సైతం ఏర్పాటు చేశామని, రుణమాఫీ పథకంపై రైతులు తమ సందేహాలను 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో జరుగుతున్న సాగు పనులపై కలెక్టర్ వ్యవసాయ అధికారులతో సమీక్షించారు. క్రాప్ బుకింగ్ ప్రక్రియపై వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పూర్తిస్థాయిలో బుకింగ్ జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

నాట్లు వేసేందుకు అవసరమైన మేర ఎరువుల స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని, మండల స్థాయిలో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయా లేదా చెక్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రుణమాఫీ టోల్ ఫ్రీ నెంబర్ 18005995459 ను జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఎల్.డి.ఎం.వెంకటేష్, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతు వేదిక వద్ద రుణమాఫీ సంబరాలు..

**- కాంగ్రెస్ నాయకులు రైతులు ప్రజా ప్రతినిధులు..**

**సూర్య బోయినపల్లి**

రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయడంతో బోయినపల్లి మండలం కొదురుపాక రైతు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి పాలభిషేకం నిర్వహించి టాపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. రైతు వేదికలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్సు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి మాట ఇచ్చిన విధంగానే రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేశారని రెండో విడత లక్ష యాభై వేలు మూడవ విడత రెండు లక్షల రూపాయల రుణమాఫీని ఆగస్టు 15 లోపు చేస్తారని అన్నారు ఈ సందర్భంగా సోనియా గాంధీకి ,రేవంత్ రెడ్డికి ,మంత్రులకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు బ్యాంకు మేనేజర్లు ,నాయకులు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.

**సూర్య ఓదెల**

మండలం లోని హరిపురం గ్రామంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు, గడ్డం వంశీ ,విజ్జన్న చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడం రాష్ట్ర చరిత్రలో నే సువర్ణాక్షరాలతో లిఖించదగినది గా ఆయన పేర్కొన్నారు. ప్రజాపాలన లో ఇచ్చిన హామీల మేరకు రుణమాఫీ అమలు చేశారని, దేశానికి అన్నం పెట్టే రైతన్నను అప్పుల ఊబి నుండి ఆశల సాగు వైపు నడిపించే ఒక బృహత్తర సాహసం రైతు రుణమాఫీ పథకం అని అన్నారు. రైతుల కళ్ళలో ఆనందాన్ని నింపిన ఈ ప్రభుత్వానికి రైతుల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతి రెడ్డి విజయేందర్ రెడ్డి, కాసారపు శ్రీనివాస్ ,అమ్ముల బిక్షపతి, గుండేటి అశోక్, ఎడవెల్లి విజయ పాల్ రెడ్డి, గుండేటి సదయ్య, గాజుల ఉపేందర్, బండి ప్రభాకర్, గుండేటి వీరయ్య, ఈద కొమురయ్య ,ఆట పల్లి శంకరయ్య, బొమ్మ ఐలయ్య, ఈద ఓదెలు రైతులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.



## నర్మాల రైతువేదికలో రుణమాఫీ సంబరాలు..

**- అన్నదాతల్లో హర్షం..**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామ రైతువేదికలో రుణమాఫీ ప్రకడించడం పట్ల రైతులు నాయకులు సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతన్నలకు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రుణమాఫీ లో భాగంగా గురువారం రోజున లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటించడం వలన రైతులు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులతో రైతు వేదిక%శ్రీ% లవద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఒరగంటి నర్సింలు ఆధ్వర్యంలో రైతులు నాయకులతో కలిసి సంబరాలు నిర్వహించారు.టపాసులు పేల్చి స్వీట్లు పంపిణి చేశారు. ఎంపీడీవో రాజేందర్ వ్యవసాయ అధికారులు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**-గంభీరావుపేటలో రుణమాఫీ సంబరాలు...**

గంభీరావుపేట మండల కేంద్రంలో రైతుల రుణమాఫీ ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి తెలంగాణ స్థూపం వద్ద టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు భాగంగా రుణమాఫీ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు, జిల్లా కార్యదర్శి తిరుపతి గౌడ్ మల్యాల రాజవిర్ అక్కపల్లి బాలయ్య రాజనర్సింహారెడ్డి అజ్మీరా భాస్కర్ నాయక్ రాజబోయిన లచ్చయ్య మల్లయ్య లతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ లో ప్రారంభమైన డి ఎస్ సి పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర డి ఎస్ సి ఆన్లైన్ పరీక్షలు గురువారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైనాయి. భారీ బందోబస్తు నడుమ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం పూట జరిగిన పరీక్షలో వంద మంది అభ్యర్థులకు గాను 78 మంది హాజరు కాగా 22 మంది గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. మంథని ఎస్సై వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**-సింగరేణిలో కార్మికుల ప్రాణాలకు రక్షణ లేదు**

**-బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి**

**సూర్య-గోదావరిఖని:**



సింగరేణి సంస్థ రామగుండం ఏరియా-3 పరిధిలోని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్-2 లో బుధవారం సాయంత్రం జరిగిన గని ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో పాటు రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, ఐఎన్టియుసి నేత బి.జనక్ ప్రసాద్, మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి తదితరులు పరామర్శించారు. పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలోని మార్చురీలో ఉన్న కార్మికుల మృతదేహాలను గురువారం ఉదయం పరిశీలించిన నాయకులు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న కార్మికులపై ఉన్నట్టుండి మట్టి పెల్లలు పెద్ద ఎత్తున మీద పడిన ఘటనలో ఇద్దరు కార్మికుల చనిపోవడం మరి కొంతమంది గాయపడటం దురదృష్టకరమని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కౌశిక్ హరి మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన కార్మికులు కేవలం అధికారుల వేధింపులు, ఇతరాత్ర చర్యల ద్వారానే దుర్మరణం చెందారని ఆరోపించారు. సింగరేణిలో గెలిచిన కార్మిక సంఘాలు ఇతర కార్మిక సంఘాల నాయకులపై కక్షపూరితంగా వ్యవహరించడం ద్వారానే కార్మికులు తాము గతంలో పనిచేసిన పని స్థలాల్లో కాకుండా ఇతర పని స్థలాల్లో పనులు చేయడం ద్వారా తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని వాస్తవ విషయాన్ని ఉన్నతాధికారులు గమనించాలని కోరారు. ప్రమాదాలు జరిగినప్పుడు నష్టపరిహారం గురించి మాట్లాడే ప్రజాప్రతినిధులు, నాయకులు అసలు ప్రమాదాలు జరగకుండా చూడడం పై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. సింగరేణి సంస్థలో కార్మికుల ప్రాణాలకు రక్షణ లేదా అని ప్రశ్నించారు. ఈ ప్రమాదంపై పూర్తిస్థాయిలో మైనింగ్ ఉన్నతాధికారులతో దర్యాప్తు చేపట్టి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో గని ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం, ఉన్నతాధికారులపై ఉందని కౌశిక హరి గుర్తు చేశారు.



## తాడిచెట్టు ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి/ఎలిగేడు**

మండలం లోని సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన పల్లె లక్ష్మయ్య గౌడ్ గత నెలలో వృత్తిరీత్యా తాడిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడగా గమనించిన సహచర గీత కార్మికులు,కుటుంబ సభ్యులు బాధితుని హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా బాధితుడు చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం జిల్లా,రాష్ట్ర కమిటీ సభ్యులు విషయాన్ని తాడి కార్పొరేషన్ చైర్మన్,ప్రిన్సిపల్ సెక్రెటరీ అయిన బుర్ర వెంకటేశం గౌడ్ కి తెలియజేయగా స్పందించిన వారు వెంటనే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి బీసీ కార్పొరేషన్ నుండి 25 వేల రూపాయల చెక్కును పల్లె లక్ష్మయ్య భార్య అయిన పల్లె అనసూయ గౌడ్ కి అందించడం జరిగింది.ఈ సందర్భంగా మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక సహాయం అందించడానికి సహకరించిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి,బీసీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం గౌడ్, లోన్ సెక్షన్ ఆఫీసర్ పాముకుంట్ల రవీందర్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎలిగేడు బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్,సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వేగోళం శంకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు గడ్డం అనిల్ గౌడ్,ఎలిగేడు మండల అధ్యక్షులు పల్లెర్ల వెంకటేష్ గౌడ్ ,సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బండారు లక్ష్మణ్ గౌడ్, మానకొండూరు మండల అధ్యక్షులు నేరెళ్ళ శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు.



# రైతు కళ్ళల్లో ఆనందమే కాంగ్రెస్ సర్కారు లక్ష్యం

## - కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి
## - కానీ విని ఎరుగని రీతిలో ఒకేసారి 32 లక్షల మంది రైతులకు రుణమాఫీ
## - రైతు రుణమాఫీతో 6 గ్యారంటీలు పూర్తి చేశాం
## - టిఆర్ఎస్ నేత హరీష్ రావు రాజీనామాకు సిద్ధం కావాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాష్ట్రంలోని రైతన్నల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి సర్కారు ప్రథమ లక్ష్యమని ఆ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని రైతులకు మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచడంతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో అర్హులైన ప్రతి రైతు లబ్ధి పొందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అదేశాలు జారీచేశారన్నారు.

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మొదటి విడత కింద జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న



23 వేల 986 మంది రైతుల రుణాల సోమ్మును ప్రభుత్వం ఈ రోజు జమ చేస్తుందని వెల్లడించారు. తెలంగాణ రైతులు నిన్న తొలి ఏకాదశి పండగ జరుపుకోగా, ఈరోజు రైతు రుణమాఫీ పండగ చేసుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు. రైతుల మొహాల్లో సంతోషం చూడాలని వరంగల్ సభలో తమ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ రైతు డిక్లేర్ చేసారన్న కేకే, ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి రెండు లక్షల రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం నడుము కట్టిందని వెల్లడించారు.నేడు మొదటి విడతగా లక్ష రుణమాఫీ చేస్తున్నామని, ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులు తలెత్తుకునేల చేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించినా, మాట తప్పకుండా మడమ తిప్పకుండా రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని స్పష్టం చేశారు. దేశంలో కనివిని ఎరుగని రీతిలో 32 లక్షల మందికి రుణమాఫీ చేశామన్న ఆయన,ఇది గతంలో ఎప్పుడూ సాధ్యం కాలేదని వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలు, బీసీ, మైనార్టీలకు, రైతులకు అండగా ఉంటుందని,వ్యవసాయం దండగ కాదు పండగ అనేలా చేస్తామని పేర్కొన్నారు. రైతు రుణమాఫీతో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేసి చూపించిందన్న కేకే మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు తన రాజీనామాకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగీతం శ్రీనివాస్, వైద్య శివప్రసాద్, గడ్డం నరసయ్య, నాగుల సత్యనారాయణ,చొప్పదండి ప్రకాష్, మ్యాన ప్రసాద్,కామిని వనిత,వెలుమాల స్వరూప, వెలుమల తిరుపతిరెడ్డి, నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్ తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం మాది

## - సిఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి - కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్:**

కేవలం రాజకీయం కోసం కాకుండా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి మాట నిలబెట్టుకున్న ప్రభుత్వ మాది అని, సీఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపు లోని రైతు వేదికలో రైతు రుణమాఫీ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన మాటలను వ్యవసాయ అధికారులు, రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం మోటార్ సైకిల్ పై ర్యాలీగా వెళ్లారు. సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ రైతులకు వేల కోట్ల



రూపాయల రుణమాఫీ చేయడం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుకుంటూ వస్తుందని, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారమే ఏక కాలంలో రుణమాఫీ చేసిన గొప్ప నాయకుడు సిఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని, అందుకే రైతులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారని, రానున్న కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలు రైతులకు అందించి వారికి మరింత తోడ్పాటును ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అలాగే ఎన్నికల హామీలో భాగంగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు తప్పక అమలు చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ చేసి వారి కళ్ళల్లో ఆనందం చూసామని, అవి మా పార్టీకి శ్రీరామరక్షగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సొల్లు బాబు, కొల్లూరు కిరణ్, కాజీపేట శ్రీనివాస్, కన్నెబోయిన శ్రీనివాస్, తోట రాజేంద్ర ప్రసాద్, నేరెళ్ల మహేందర్, గూడూరు స్వామి రెడ్డి, వడ్లూరు విజయ్ కుమార్, మిడిదొడ్డి శ్రీనివాస్, యేముల పుష్పలత, పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఖాలిద్ హుస్సేన్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, చందు, అప్సర , మిడిదొడ్డి రాజు, తౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల హామీలు నెరవేర్చాలి

## - సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన



**సూర్య జగిత్యాల**

ఆశా వర్కర్లకు పనిభారం తగ్గించి జాబ్ చార్ట్ ఇవ్వాలని సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ఎదుట ఆశా కార్యకర్తల 23 రకాల డిమాండ్లను నెరవేర్చాలని నిరసనలో భాగంగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయనికి సీఐటీయూ నేత సులోచన నేతృత్వంలో,ఆశ వర్కర్ల జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు ఆత్మకూరి లత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన ఆశాలను అక్కడికి వెల్లి నిరసన తెలుపకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వకుండా వెళ్ళేదిలేదని ఆశాలు పట్టుబట్టడంతో జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్ పోలీస్ సిబ్బంది కలుగజేసుకుని కార్యాలయానికి కొంత దూరంలో తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే పీఏ కు ఇప్పించారు. ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ గ్రామాలల్లో ఆశాలతోనే ప్రభుత్వం అన్నిరకాల సర్వేలు చేయిస్తూ సరైన జీతాలు చెల్లించడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపర్చలన్నారు. చనిపోయిన ఆశాలకు 50 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన అంశాలు, ఆరోగ్య శాఖ కమిషన్ ఆశాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాయికంటి దివ్య, జీవ లక్ష్మి, లావణ్య, వసంత, భాగ్యలక్ష్మి, జయ, ప్రేమలత, మంజుల, సంధ్య, రూప తదితరులు పాల్గొన్నారు.

# ఫీజ్ రీయింబర్స్ మెంట్ విడుదలకు చొరువ చూపాలని మంత్రి శ్రీధర్ బాబుకి విజ్ఞప్తి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్రం లో పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజ్ రీయింబర్స్ మెంట్ నిధుల విడుదలకు చొరవ చూపాలని మంత్రి శ్రీధర్ బాబుకి మిస్టర్ క్వార్టర్స్ లో కలసి వినతి పత్రం సమర్పించారు.ఇటీవల జరిగిన ఇంజనీరింగ్ కళాశాలల సమావేశం లో పూర్తి స్థాయి బకాయిలు విడుదల చేస్తామని దానికి సంబంధించిన బాధ్యతలను మంత్రి శ్రీధర్ బాబుకి అప్పగించిన నేపథ్యంలో గురువారం మంత్రిని కలసి నిధులు త్వరగా విడుదల చేసి పెద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది.దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిధుల విడుదలకు చొరవ చూపిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు , రాచమల్ల రాజు , దొగ్గలి శ్రీధర్ లు పాల్గొన్నారు.



# ఏకకాలంలో రుణమాఫీ కాంగ్రెస్ తోని సాధ్యమైంది

## - మానకొండూరు ఎమ్మెల్యే :డా.సత్యనారాయణ

**సూర్య,మానకొండూరు**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందని, అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని మానకొండూరు శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీలో భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులు సదాశివపల్లి స్టేజి నుండి మానకొండూరు రైతు వేదిక వరకు బైక్ ర్యాలీ నిర్వహించి వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మానకొండూరులోని రైతు వేదికలో కాంగ్రెస్ పార్టీ కిషన్ సెల్ మండల అధ్యక్షులు రామిడి తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల రైతులతో కలిసి ఎమ్మెల్యే సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెలిచాల రాజేందర్ రావు తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ వీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీని నాలుగు విడుదలగా ఐదు సంవత్సరాల పాటు చేసినా కూడా రైతులకు రుణమాఫీ కాలేదని వడ్డీలు కట్టలేక రైతులు ఇబ్బందులు గురయ్యారని తెలిపారు. కానీ కాంగ్రెస్ పార్టీ దేశంలో ఎక్కడ లేని విధంగా ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిందని వచ్చే ఆగస్టు 15వ తేదీ లోపు 2 లక్షల వరకు రుణాలను మాఫీ చేసి చరిత్ర సృష్టిస్తామని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని ఆలయంలో ప్రకటించిన మాజీ మంత్రి హరీష్ రావు వెంటనే తన రాజీనామాను స్పీకర్ ఫార్మాట్లో చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మానకొండూరు మండలంలో 15,634 మంది రైతులకు గాను రూ. 81.26 కోట్ల రుణం మాఫీ కావడం సంతోషదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ , మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి,కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రామిడి తిరుమల్ రెడ్డి,నాయకులు గసికంటి సంపత్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి,మర్రి ఓదేలు,జడల రమేష్, మహిళా మండల అధ్యక్షురాలు దూలం దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు..

# 31 వేల కోట్ల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

దేశంలో ఎక్కడా లేనివిధంగా 31 వేల కోట్లతో రుణమాఫీ అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమే అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల అర్బన్ మండలం అంబారీ పెట్ రైతు వేదికలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా రైతు రుణమాపి 2024 నిధుల విడుదల కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రాంబాబు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం లో తొమ్మిది వేల రైతు కుటుంబాలకు ఈరోజు రుణమాఫీ అమలు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే రైతు భరోసా నిధులు కూడా రైతుల ఖాతాల్లో జమవుతాయని తెలిపారు. రైతు బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటారని కొనియాడారు. కాంగ్రెస్ హయాం లోనే సాగు నీటి కాలువలు తవ్వడం జరిగిందని గుర్తు చేశారు. జగిత్యాల అర్బన్ మండలం లో 399 కుటుంబాలకు ఈరోజు రుణ విముక్తి జరిగిందన్నారు. అప్పుల్లో కూరుకుపోయిన రైతును ఆదుకోవడమే లక్ష్యం గా రుణ మాఫీ అమలు చేస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో వినీల, ఎంపిడివో విజయ లక్ష్మి, ఎంపివో సలీం, ఏఈవో నాగరాజు, నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, రమేష్ రావు, గంగాధర్, రైతులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.